**కేంద్ర రైల్వే మంత్రితో సీఎం రేవంత్‌తో కలిసి, వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య భేటీ**




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

**జర్నలిస్ట్ అనిల్ కుమార్‌ను సన్మానించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...**




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 350 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- శనివారం 14 డిసెంబర్ 2024



- పెండింగ్ లో ఉన్న రూ. 1800 కోట్లు తక్షణమే ఇవ్వండి
- ఏపీ నుండి వచ్చే రూ.408 కోట్లను ఇప్పించండి
- రూ. 2,547.07 కోట్ల రికవరీ ఆదేశాలు ఏకపక్షంగా ఉన్నాయి
- మరోసారి సమీక్షించి కేంద్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలి
- నిర్మలా సీతారామన్‌ను కోరిన సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణకు రావాల్సిన నిధులు అందేలా చూడాలని వినతి
- కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తో భేటీ
- పెండింగ్ రైల్వే ప్రాజెక్ట్ లపై సీఎం చర్చ
- కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీకై విజ్ఞప్తి

# నిధుల విడుదలలో కేంద్రం చొరవ చూపాలి

**న్యూఢిల్లీ,డిసెంబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణకు రావాల్సిన నిధులు అందేలా చూడాలని కేంద్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులను కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో కేంద్రం చొరవ చూపాలని సీఎం ప్రత్యేకంగా కేంద్రాన్ని కోరారు. రాజస్థాన్ పర్యటన పూర్తి చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు. ప్రధానంగా తెలంగాణ నిధులు, రైల్వే ప్రాజెక్ట పూర్తి, పలు అంశాలపై సీఎం రేవంత్ సుధీర్ఘ చర్చలు జరిపారు. కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తో భేటీ కాగా, పెండింగ్ లో ఉన్న రైల్వే ప్రాజెక్ట్ లపై సీఎం చర్చించారు. అందులో కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, వికారాబాద్ - కృష్ణ స్టేషన్ల మధ్య పూర్తిగా రైల్వే శాఖ వ్యయంతో నూతన రైలుమార్గం నిర్మించాలని కోరారు.అనంతరం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ తో భేటీ కాగా కీలక అంశాలపై చర్చ సాగింది. వెనక బడిన జిల్లాలకు పునర్విభజన చట్ట ప్రకారం ఇవ్వాల్సిన నిధులను వెంటనే తెలంగాణకు విడుదల చేసేలా

వివరాలు 2లో

# అల్లు అర్జున్ అరెస్ట్




**హైదరాబాద్,డిసెంబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్టు అయ్యారు. పుష్ప 2 సినిమా బెన్ ఫిట్ షో సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో ఓ మహిళ మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆమె కుమారుడు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై సంధ్య థియేటర్ ఓనర్, అల్లుఅర్జున్ పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పటికే సంధ్య థియేటర్ ఓనర్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. తాజాగా అల్లుఅర్జున్ ను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం ఆయనను చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో స్టేషన్ వద్ద భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు, తనపై నమోదైన కేసును కొట్టివేయాలని ఇటీవల అల్లుఅర్జున్ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

# ఫార్ములా ఈ-కారు రేసు నిర్వహణలో కేటీఆర్‌పై అవినీతి ఆరోపణలు

- కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ ఆమోదం



**హైదరాబాద్,13 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకోనుంది. ఫార్ములా ఈ-కారు రేసులో అవినీతి ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. దీంతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఆయనను విచారించేందుకు సన్నద్ధం అవుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ వేదికగా గతేడాది ఫిబ్రవరిలో ఫార్ములా ఈ-కారు రేస్ జరిగిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఫార్ములా ఈ-కారు రేసు నిధుల కేటాయింపులలో భారీ అవినీతి జరిగినట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ సంస్థ ఏసీబీకి ఫిర్యాదు చేసింది. దీంతో ఈ కేసులో ఇప్పటికే ఉన్న ఇద్దరు పురపాలక శాఖ అధికారులతో పాటు అప్పట్లో

వివరాలు 2లో




# రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదు

- ఎందరో మహానుభావుల అనుభవసారం
- నెహ్రూ పేరునే ఎన్నటికీ చెరిపేయలేరు
- లోక్‌సభలో రాజ్యంగంపై చర్చలో ప్రియాంక

# అల్లు అర్జున్ అరెస్టు ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనం:కిషన్‌రెడ్డి



**హైదరాబాద్,13 (పిసిడబ్ల్యూ న్యూస్):**సినీ హీరో అల్లు అర్జున్ అరెస్టు ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు సంబంధిత అధికారులకు ముందుగానే సమాచారం ఇచ్చినప్పటికీ అరెస్టు చేయడం ఉద్దేశపూర్వకంగా జరిగినట్లు అర్థమవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమ వేదిక వద్ద భద్రత కల్పించాల్సిన బాధ్యత పోలీసులదని, కానీ అది చేయకుండా వ్యక్తిగతంగా అల్లు అర్జున్‌ను టార్గెట్ చేయడం సరికాదని అన్నారు. రాష్ట్రంలో సినీ నటులను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేస్తున్నార నేది మరోసారి నిరూపితమైందని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈ అరెస్టును, పాలకుల అధికార దుర్వినియోగాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నానని అన్నారు.**అల్లు అర్జున్ అరెస్టులో పోలీ సుల తీరు దారుణం: బండి సంజయ్...**

వివరాలు 2లో

# మోహన్‌బాబుకు హైకోర్టులో చుక్కెదురు

- ముందస్తు బెయిల్ పిటిషన్ వాయిదా
- జర్నలిస్టుపై దాడి ఘటనలో కేసు నమోదు



**హైదరాబాద్,డిసెంబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** నటుడు మోహన్‌బాబుకు హైకోర్టులో చుక్కెదురైంది. జర్నలిస్టుపై దాడి ఘటనలో మోహన్‌బాబు వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయస్థానం తిరస్కరించింది. జల్‌పల్లిలోని మోహన్ బాబు ఇంటి వద్ద జరిగిన ఘర్షణపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఈ కేసులో పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా, తనను అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని ఆయన పిటిషన్ వేశారు. అయితే మోహన్‌బాబు అభ్యర్థనను ఉన్నత న్యాయస్థానం తిరస్కరించింది. పిటిషన్‌పై తదుపరి విచారణను న్యాయస్థానం గురువారానికి వాయిదా వేసింది.

# భారత రాజ్యాంగం ప్రతీ పౌరుడికి దిక్సూచి : రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్




# తెలుగు రాష్ట్రాల్లో చంపేస్తోన్న చలి పులి

## తగ్గిన ఉష్ణోగ్రతలు.. వణుకుతున్న జనం



**హైదరాబాద్,డిసెంబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలుగు రాష్ట్రాలనూ మంచు ముంచేస్తోంది. చలితీవ్రత రోజురోజుకు పెరుగుతుంది. అటు దట్టమైన మంచుతో వాహనాలు, విమానాల రాకపోకలు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో భారీగా పొగ మంచు కురు స్తోంది. పొగమంచుతో విమానాల రాకపోకలపై ప్రభావం పడుతోంది. బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ వెళ్లే విమానాలు ఆలస్యం అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో పొగమంచు ప్రభావం రోజురోజుకీ ఎక్కువవుతోంది. ఇక మంచు ఎక్కువగా ఉండటంతో విమానాల రాకపోకలకు సైతం ఆటంకం కలుగుతోంది. ఆదిలాబాద్, అల్లూరి జిల్లాల్లో కనిష్ట స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. రెండు రాష్ట్రాల్లోనూ కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తక్కువగా నమోదయ్యాయి. అటు ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగులలో అత్యల్పంగా 10 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రాను న్న రోజుల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో

వివరాలు 2లో



# ఎర్రకోటను అప్పగించాలని మొఘల్ వారసుల పిటిషన్

- పిటిషన్‌ను కొట్టివేసిన ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ,డిసెంబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎర్రకోటను తమకు అప్పగించాలని కోరుతూ మొఘల్ వారసులు వేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. ఎర్రకోటను తమ పూర్వీకులు నిర్మించారని, దానిని ప్రభుత్వం తమకు ఇచ్చేయాలంటూ మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్-2 మునిమనుమడి భార్య సుల్తానా బేగం ఢిల్లీ హైకోర్టులో 2021లో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు దానిని కొట్టివేసింది. గతంలో బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ తమ పూర్వీకుల నుంచి అక్రమంగా తీసుకున్న ఎర్రకోటను తమకు అప్పగించాలని అందులో పేర్కొన్నారు. మొదటి స్వాతంత్ర్య యుద్ధం అనంతరం మొఘలుల ఆస్తులు, ఎర్రకోట వంటి కట్టడాలను బ్రిటిష్ వారు ఆక్రమించుకున్నారని, దీంతో దేశం విడిచి వెళ్లిపోయిన నాటి మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్-2 1862లో మృతి చెందినట్లు పిటిషన్‌లో తెలిపారు.వారు నిర్మించిన ఎర్రకోటను ప్రభుత్వం ఆక్రమించుకుందని

వివరాలు 2లో

## నిధుల విడుదలలో కేంద్రం చొరవ చూపాలి

(మొదటి పేజీ తరువాయి)

చూడాలని కేంద్ర మంత్రికి సీఎం సూచించారు. నాలుగేళ్ల నుండి పెండింగ్‌లో ఉన్న రూ. 1800 కోట్లు తక్షణం విడుదల చేయాలన్నారు. ఉమ్మడి సంస్థల నిర్వహణ వ్యయం రూ.408 కోట్లను ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పించాలని కేంద్రాన్ని కోరారు.విదేశీ ఆర్థిక సహాయంతో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య రుణాల పంపిణీ విషయంలో తెలంగాణ నుండి ఏకపక్షంగా రూ. 2,547.07 కోట్ల రికవరీకి కేంద్రం ఏకపక్ష ఆదేశాల పై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు సీఎం. అలాగే ఈ విషయంలో మరోసారి సమీక్షించి సరైన నిర్ణయం తీసుకోవాలని వినతి పత్రాన్ని కూడా సీఎం అందజేశారు. అయితే కేంద్రాన్ని సీఎం కోరగా, సానుకూల స్పందన వచ్చినట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా తెలంగాణ పట్ల వివక్షత చూపకుండా, రాష్ట్రానికి రావాల్సిన నిధులు త్వరితగతిన అందేలా చూడాలని సీఎం కోరారు. సీఎం వెంట తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు కూడా భేటీలలో పాల్గొని తమ వాణి వినిపించారు.

## ఫార్ములా ఈ-కారు రేసు నిర్వహణలో కేటీఆర్‌పై అవినీతి ఆరోపణలు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్‌పై కేసు నమోదు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేఖ రాసింది. స్పందించిన ప్రభుత్వం ఇద్దరు అధికారులపై విచారణకు అనుమతించింది. అలాగే ప్రజా ప్రతినిధిగా ఉన్న కేటీఆర్‌పై కేసు నమోదు కోసం అనుమతి ఇవ్వాలని గవర్నర్‌ను కోరింది. దీనిపై న్యాయ సలహా మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కేటీఆర్‌ను విచారించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.

## తెలుగు రాష్ట్రాల్లో చంపేస్తోన్న చలి పులి

(మొదటి పేజీ తరువాయి)

కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.ఉత్తర, ఈశాన్య భారతం మీదుగా వీస్తున్న గాలుల ప్రభావంతో రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతోంది. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాసులను చలి వణికిస్తోంది. రోజురోజుకూ పడిపోతున్న ఉష్ణోగ్రతల కారణంగా జిల్లా వ్యాప్తంగా మంచు కమ్మేసింది. ఆదిలాబాద్‌లో కనిష్ఠంగా 7.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. చలికి తోడు గాలులు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మరోవైపు హైదరాబాద్‌లో చలిపంజా విసురుతోంది. దీంతో నగర వాసులు బయటకు వచ్చేందుకు వణుకుతున్నారు.. ఉదయం 9 దాటినా చలి తీవ్రత కొనసాగుతోంది.


## ఎర్రకోటను అప్పగించాలని మొఘల్ వారసుల పిటిషన్

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. తమ ఆస్తిని తిరిగి ఇప్పించాలని కోరారు. ఆస్తిని తమకు అప్పగించడానికి ప్రభుత్వం సిద్ధంగా లేకుంటే అందుకు పరిహారం ఇప్పించాలని కోరారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం... ఆమె అప్పీల్‌ను తోసిపుచ్చింది.

## భారత రాజ్యాంగం ప్రతీ పౌరుడికి దిక్సూచి : రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**న్యూఢిల్లీ,డిసెంబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతరాజ్యాంగం ప్రతి పౌరుడికి ఒక దిక్సూచి అని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా పార్లమెంట్‌లోని ఉభయ సభల్లో రెండు రోజుల పాటు ప్రత్యేక చర్చ జరగనున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా లోక్‌సభలో శుక్రవారం ఉదయం జీరో అవర్ ముగిసిన తర్వాత చర్చ ప్రారంభమైంది. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దిగువ సభలో రాజ్యాంగంపై చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. దేశాన్ని ఐక్యంగా, ప్రజాస్వామ్యంగా, స్వావలంబనగా ఉంచేందుకు రాజ్యాంగం ఓ రోడ్‌మ్యాప్‌గా ఉపయోగపడుతుందని తెలిపారు. అయితే, ప్రతిపక్షాలు అనేక సందర్భాల్లో రాజ్యాంగాన్ని అవమానించాయని మండిపడ్డారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని ముఖ్యమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని అనేక కీలక పథకాలను అభివృద్ధి చేసినట్లు చెప్పారు. కాగా, శనివారం వరకూ ఈ చర్చ కొనసాగుతుంది. సభ్యులు దీనిపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఇక చర్చకు ముగింపుగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రేపు సమాధానం ఇవ్వనున్నారు.



# అల్లు అర్జున్ అరెస్టు ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనం:కిషన్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ నటుడు అల్లు అర్జున్ అరెస్టు సందర్భంగా పోలీసులు వ్యవహరించిన తీరును కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా ఖండించారు. ఎక్స్ వేదికగా ఆయన శుక్రవారం ఈ అరెస్టును ఖండిస్తూ బట్టలు మార్చుకోవడానికి సమయం ఇవ్వకుండా బెడ్ రూమ్ నుంచి నేరుగా అరెస్టు చేసి తీసికెళ్లడాన్ని ఆయన తప్పుబట్టారు. ఒక జాతీయ అవార్డు గ్రహితను, ప్రముఖ హీరో పట్ల ఈ రకంగా అమర్యాదగా వ్యవహరించి అవమానించి అగౌరవపరిచిన తీరు ఎంత మాత్రం సమర్థనీయం కాదని అన్నారు. తన నటనతో భారతీయ సినిమాకు ప్రపంచ గుర్తింపు తెచ్చిన ఓ నటుడు పట్ల పోలీసులు మర్యాదగా వ్యవహరించి ఉండాల్సిందని తెలిపారు. సంధ్య థియేటర్లో జరిగిన తొక్కిసలాటలో ఒక మహిళ మరణించడం చాలా దురదృష్టకరం, అయితే ఇది భారీ జనసందోహాన్ని నిర్వహించడంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని మాత్రమే ఈ ఘటన నొక్కి చెబుతుందని తెలిపారు. ఇందుకు ప్రభుత్వం, పోలీసులే బాధ్యత వహించాలన్నారు. **తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ తప్పు లేదు: రాజాసింగ్...** తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ తప్పు లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆత్మపరిశీలన చేసుకోవాలని గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ వ్యాఖ్యానించారు.. అల్లు అర్జున్ అరెస్టుపై ట్విట్టర్ వేదికగా స్పందించిన రాజాసింగ్ ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేశారు. ఈ విషాదకరమైన తొక్కిసలాట ఘటన పోలీసు శాఖ వైఫల్యమేనని, జాతీయ అవార్డు గెలుచుకున్న అల్లు అర్జున్ కాదని అన్నారు. అలాగే అల్లుఅర్జున్ తన విజయాలతో తెలుగు రాష్ట్రాలకు ఎనలేని గర్వం తెచ్చారని తెలిపారు. ఆయన నేరుగా బాధ్యత వహించని దానికి అతనిని జవాబుదారీగా ఉంచడం అన్యాయం, అసమంజసమైనదని వ్యాఖ్యానించారు.

---

## రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదు

- ఎందరో మహానుభావుల అనుభవసారం
- నెహ్రూ పేరునే ఎన్నటికీ చెరిపేయలేరు
- లోక్‌సభలో రాజ్యంగంపై చర్చలో ప్రియాంక

**న్యూఢిల్లీ,డిసెంబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా లోక్‌సభలో ప్రత్యేక చర్చ జరుగుతోంది. జమిలిపైనా ప్రభుత్వం ముందుడుగు వేయడంతో వాడీవేడీగా చర్చ సాగింది. ఎందరో మహానుభావుల అనుభవ సారం మన రాజ్యాంగం అని అన్నారు. ఇందులో విపక్షాల తరఫున కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా చర్చను ప్రారంభించారు. ఎంపీగా ఇటీవలే పార్లమెంట్‌లో అడుగుపెట్టిన ఆమె.. లోక్‌సభలో ప్రసంగం చేయడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార భాజపా, ఆరెస్సెస్‌పై విమర్శలు చేశారు. రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదని ఆర్‌ఎస్‌ఎస్‌ను ఉద్దేశించి దుయ్యబట్టారు. భాజపా ఎల్లప్పుడూ గతం గురించే మాట్లాడుతుంది. కానీ, దేశ ప్రగతి కోసం ఇప్పుడేం చేస్తున్నారో వారు మాట్లాడాలన్నారు. దేశంలో జరిగే అన్నిటికీ నెహ్రూనే కారణమా? నెహ్రూ పేరును, ఆయన ప్రసంగాలను మీరు పుస్తకాల నుంచి తొలగించగలరేమో.. కానీ, స్వతంత్ర్య పోరాటంలో, జాతి నిర్మాణంలో ఆయన పాత్రను చెరిపేయలేరు‘ అని ప్రియాంక కౌంటర్ ఇచ్చారు.. ఈ సందర్భంగా 2017లో జరిగిన ఉన్నావ్ అత్యాచార ఘటనను ఆమె ప్రస్తావించారు. ఇలాంటి ఘటనల్లో బాధితులకు పోరాడే హక్కును రాజ్యాంగమే కల్పించిందన్నారు. ఈ సందర్భంగా అదానీ వ్యవహారంపై కాంగ్రెస్ ఎంపీ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ‘ఒక్కరిని కాపాడటం కోసం 142 కోట్ల మంది భారతీయుల ప్రయోజనాలను విస్మరిస్తున్నారు. సంపద, రోడ్లు, పోర్టులు, గనులు అన్నీ ఆయనకే ఇస్తున్నారు‘ అని మండిపడ్డారు. ప్రజల తరఫున పోరాడే ప్రతిపక్షాల గళాన్ని అణచివేసేందుకు తప్పుడు కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేసి విపక్ష నేతలపై వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఇతర దేశాలతో పోలిస్తే మన స్వాతంత్ర్య పోరాటం ప్రత్యేకమైనది. సత్యం, అహింస అనే పునాదులపైనే మనం పోరాడాం. మన స్వాతంత్ర్య ఉద్యమం ప్రజాస్వామ్య గళం. దాన్నుంచి ఉద్భవించినదే రాజ్యాంగం. ఇది కేవలం డాక్యుమెంట్ కాదు.. అంబేద్కర్, మౌలానా ఆజాద్, రాజగోపాలచారి, నెహ్రూ వంటి ఎంతోమంది నేతలు ఎన్నో ఏళ్ల పాటు తమ జీవితాలను అంకితం చేసి దీన్ని రూపొందించారు. ప్రజా హక్కులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా



గళమెత్తే శక్తిని రాజ్యాంగం మనకు కల్పించింది. ఇది దేశ ప్రజలను కాపాడే ’సురక్షా కవచం’లా ఉంది. అయితే దీన్ని బద్దలుకొట్టేందుకు అధికార ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేసింది. గత పదేళ్లలో ఈ రక్షణ కవచాన్ని బలహీనపర్చింది. లేట్రల్ ఎంట్రీ, ప్రైవేటీకరణ వంటి చర్యలతో రిజర్వేషన్లను బలహీనపర్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ మెజార్టీ వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చాలని ఎన్డీయే భావించింది. అది జరగకపోవడంతో ఆ ప్రతిపాదనలపై వెనక్కి తగ్గింది. ఇది సంవిధాన్.. సంఘ్ రూల్ బుక్ కాదు‘ అని కాంగ్రెస్ ఎంపీ దుయ్యబట్టారు. కులగణన జరగాలని దేశ ప్రజలంతా కోరుకుంటున్నారని తెలిపారు.

---

# వంతెన సమస్యను సమర్థంగా పరిష్కరించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డికి తులాభారంతో సత్కరించిన వ్యాపారస్తులు

- కల్మషం లేని ప్రేమానురాగాలతో ఎమ్మెల్యే నాయినికి లడ్డూ,ఆపిల్స్ లతో తులాభారం వేసి కృతజ్ఞత భావాన్ని చాటుకున్న వ్యాపార వర్గాలు
- రాజకీయాలకు అతీతంగా పనిమంతుడికి కట్టిన పట్టాభిషేకం







**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎమ్మెల్యే గా గెలిచిన తొలి ఏడాదిలోనే హనుమకొండ పట్టణంలో చౌరస్తాలో వ్యాపార వర్గాలకు సమస్యాత్మకంగా మారిన సిపి రెడ్డి కాంప్లెక్స్ వంతెనను సమర్థవంతంగా పరిష్కరించిన సందర్భాన్ని పురస్కరించుకొని, శుక్రవారం సిపి రెడ్డి కాంప్లెక్స్ వ్యాపార వర్గాల నాయకులు అందరూ కృతజ్ఞత భావాన్ని తెలుపుతూ.. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి లడ్డూ, ఆపిల్ పండ్లతో తులాభారం నిర్వహించి తమ ప్రేమను చాటుకున్నారు.ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో గెలిచిన ఎమ్మెల్యే గా నిత్యం మీ సమస్యలే పరిష్కారంగా,మీ అభివృద్దే ధ్యేయంగా ముందుకు ముందుకు వెళ్తున్నానని, ఈ క్రమంలో నా దృష్టికి వచ్చిన చౌరస్తాలో సమస్యాత్మకంగా ఉన్న ఇనుప వంతెన పై అసాంఘిక కార్యకలాపాలు జరుతున్న క్రమంలో తీసేయాలని నిర్ణయించుకున్నానని, రాజకీయాలకు అతీతంగా జరిగిన ఈ కార్యక్రమం నా జీవితంలో ఒక కీలక ఘట్టం అని, ప్రజల సహకారం, అధికారుల సమన్వయం, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ నాయకత్వంలో మరింత అభివృద్ధి చేసి చూపిస్తా... ఎమ్మెల్యేగా గెలిచినా తరువాత కొన్ని సందర్భంలలో రాజకీయ లబ్ధిచూడలేను.. ప్రజల శ్రేయస్సు, ప్రజాభివృద్ధి ముఖ్య ఉద్దేశంతో ముందుకు వెళుతుంటా...ఇనుప వంతెన తీసివేసిన తర్వాత చౌరస్తా ప్రధాన రహదారికి నూతన శోభ సంతరించుకున్న తర్వాత చాలా సంతోషం వేసింది. రాజకీయంగా కొన్ని సందర్భాలలో పూలు వేస్తారని, రాళ్లు రువ్వుతారని, అన్నింటికి నిలబడే ప్రజల కోసం ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. సిపి రెడ్డి కాంప్లెక్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

---

## గుట్కా ప్యాకెట్లను పట్టుకున్న పోలీసులు

**పరకాల, డిసెంబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిషేధిత గుట్కా ప్యాకెట్లను అక్రమంగా విక్రయిస్తున్న సత్యనారాయణ వ్యక్తి నుండి ప్రాపర్టీ స్వాధీనపరచుకొని, అదుపులోకి తీసుకోవడం జరిగిందని పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే.. శుక్రవారం పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో పరకాలలోని పులిలా సత్యనారాయణ కిరాణంలో ప్రభుత్వం నిషేధించబడిన అంబర్ , గుట్కా లో అమ్ముతున్నారని సమాచారం మేరకు కిరాణా షాప్ వద్దకు వెళ్లేసరికి, పారిపోయే ప్రయత్నం చేయగా.., పట్టుకొని విచారించగా అతని వద్ద నుండి రూ. 80,160 విలువగల నిషేధిత గుట్కాలను స్వాధీనం చేసుకొని, సత్యనారాయణ వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని పోలీసులు తెలిపారు.



## ఆర్టీసీ ఆర్‌ఎంను కలిసిన జెఏసి నాయకులు



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ముందు నిర్మించబడిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మరియు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం గార్ల విగ్రహాలకు వేసిన ముసుగులు తొలగించి ఆవిష్కరించుటకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జెఏసి నాయకులు మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల క్రితం మహనీయుల విగ్రహాలను నెలకోల్పినప్పటికి వాటిని ఆవిష్కరించకుండా అడ్డుకోవడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇట్టి విషయం పై ఆర్ఎం బి రాజు స్పందిస్తూ మా పై అధికారులతో మాట్లాడి అవిష్కరణకు సహకరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జెఏసి కన్వీనర్లు వంతడుపుల సంపత్, మాతంగి శంకర్,దుండ్ర రాజయ్య, మాతంగి లక్ష్మన్ అంబాల సతీష్ కన్నం లక్ష్మన్ కోమ్ము సంపత్ సముద్రాల మల్లేశం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నేతలను సన్మానించిన చైర్మన్ జంగా రాఘవరెడ్డి




**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించి, అధ్యక్షులుగా గంగుల రణధీర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా అక్కల ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా ప్రదీప్ ధర్మసాగర్, మండల ఉపాధ్యక్షులుగా నరేందర్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ని, యూత్ అధ్యక్ష కార్యదర్శుల తో పాటు, టీం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నేతలను చైర్మన్ జంగా రాఘవరెడ్డి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ సందెల విజయ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ గంగుల శ్రీనువాస్ రెడ్డి, కృష్ణ, బోయిని కుమార్ యాదవ్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కత్తుల కవిత తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ అనిల్ కుమార్‌ను సన్మానించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...



**మానకొండూర్,డిసెంబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** టీయూజేడబ్ల్యూ జిల్లా ఈసీ తెలంగాణ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (టీయూజెడబ్ల్యూ) కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన తిమ్మాపూర్ మండలానికి చెందిన ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ సిరిసిల్ల అనిల్ కుమార్ ను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అభినందించారు. శుక్రవారం మండల కేంద్రానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ కు శాలువా కప్పి సన్మానించారు. ఈనెల 11వ తేదీన ఎల్ఎండీ కాలనీలో శ్రీ తాపాల లక్ష్మినర్సింహస్వామి దేవస్థానం ఫంక్షన్ హాల్ లో జరిగిన యూనియన్ ఎన్నికల్లో అనిల్ కుమార్ జిల్లా ఈసీ మెంబర్ గా ఘన విజయం సాధించడంపై ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. తిమ్మాపూర్ మండలానికి చెందిన ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, కెమెరామెన్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అనిల్ కుమార్ ను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడతానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ప్రెస్ క్లబ్ బాధ్యులు,మండల విలేకరులతోపాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలను పకడ్బందీగా నిర్వహించాలి



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 2024 క్రిస్మస్ వేడుకలను అధికారులు ఘనంగా నిర్వహించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ వేడుకల ఏర్పాట్లపై క్రైస్తవ పాస్టర్లు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. క్రిస్మస్ వేడుకల కోసం తగిన ఏర్పాట్లను ప్రణాళికాబద్ధంగా రూపొందించు కోవాలన్నారు. క్రిస్మస్ పండుగను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా శాంతియుతంగా జరుపుకోవాలని, పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను పకడ్బందీగా అనుసరించాలని సూచించారు. క్రిస్మస్ వేడుకల నేపథ్యంలో పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని హనుమకొండ, కాజీపేట మండలాలకు వేడుకల నిర్వహణకు రూ. 2 లక్షలను మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతరం పాస్టర్స్ మత ప్రబోధకులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మురళీదర్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీఓ లు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, అన్ని మండలాల తహసీల్దార్ లు, క్రైస్తవ పాస్టర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర రైల్వే మంత్రితో సీఎం రేవంత్‌తో కలిసి, వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య భేటీ




**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తో జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ.. నష్కల్– హసన్ పర్తి, నష్కల్ –చింతలపల్లి బై పాస్ లైన్ కారణంగా వరంగల్ త్రినగరి అభివృద్ధికి అవరోధా లేర్పడకుండా, రైతాంగం వ్యవసాయ కమతాలు ముక్కలు కాకుండా ఉండే రీతిలో తాను ప్రత్యామ్నాయ అలైన్ మెంట్ ప్రతిపాదనలు చేయనున్నట్టు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి తెలంగాణ రైల్వే ప్రాజెక్టుల పురోగతి అంశాన్ని చర్చించిన సందర్భంలో వరంగల్ ఎంపీ తాను ప్రత్యామ్నాయాలను మంత్రి దృష్టికి తెస్తానని వివరించారు. కాజీపేటలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటవుతున్న వ్యాగన్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ను గురించి, కాజీపేట ప్లాట్ ఫామ్ ల విస్తరణ గురించి కూడా మంత్రితో జరిగిన సమావేశంలో పునరుద్ఘాటించినట్టు , ఈ అంశం లో మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించినట్లు డాక్టర్ కడియం కావ్య వెల్లడించారు. కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలసి ఎంపీ డా. కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటును పేర్కొన్న విషయాన్ని కేంద్ర మంత్రికి ఎంపీ గుర్తు చేశారు. కాజీపేటలో పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ (పీవోహెచ్) వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించిందని తెలిపారు. ఆ తర్వాత సైతం కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాశారని వివరించారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు అనేది కాజీపేట వాసుల కల మాత్రమే కాదని.. యావత్ తెలంగాణ స్వప్నమని కేంద్ర మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా రైల్వే మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ పార్లమెంట్ సభ్యులు శాలువా కప్పి సత్కరించారు.

## 50వ డివిజన్‌లో సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా 50వ డివిజన్ సహకార్ నగర్ లో రూ. 25లక్షల నిధులతో సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాలకాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కి ఇటీవలే రూ. 187కోట్ల నిధులను కేటాయించారని ప్రాధాన్యత పరంగా కాలనీలలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని అన్నారు. అంతక ముందు గణపతి దేవాలయంలో గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నెక్కొండ కవిత కిషన్, డివిజన్ అధ్యక్షులు సయ్యేద్ ఆఫ్సర్, కాలనీ వాసులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కొత్తపల్లి మండల స్థాయి సిఎం కప్ క్రీడోత్సవాలు...

- ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుంది,రాష్ట్ర దేశ స్థాయిలో రాణించాలి
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ జిల్లా, డిసెంబర్ 14 (పీసీడబ్ల్యూ న్యూస్):** కొత్తపల్లి మండల స్థాయి సీఎం కప్ 2024 బాలుర విభాగంలో కబడ్డీ కోకో వాలీబాల్ అథ్లెటిక్స్ ఫుట్బాల్ యోగ క్రీడాంశాల్లో టోర్నమెంట్ కం సెలెక్షన్స్ ఆల్ఫోర్స్ ఈ టెక్నో స్కూలు కొత్తపల్లి లో నిర్వహించారు.ఏడు గ్రామాల నుండి సుమారు 350 మంది క్రీడాకారులు పాల్గొన్నారు గెలుపొందిన జట్లకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మెడల్స్, మేమొంటోలు ప్రదానం చేశారు. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తున్నదని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్ర స్థాయి దేశ స్థాయిలో రాణించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఎంఈవో అబ్దుల్ అజీం వ్యవహరించారు.విశిష్ట అతిథులుగా ఆల్ఫోర్స్ చైర్మన్ వి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు, ఎల్ వెంకటరమణ, బి శ్రీనివాస్, ఏ శ్రీనివాస్, ఈ హరీష్ ,ఎస్ సందీప్ సింగ్ ,రవి, ఇంద్రజిత్ సింగ్ ,లింగన్న మొదలగు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు గిన్నె లక్ష్మణ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ తెలిపారు.




## ఎరుపుకెక్కిన శ్రీనగర్

### - ఇండ్లతో పాటు పంట పొలలపై ఎర్రమట్టి




**మల్లంపల్లి ప్రతినిధి, డిసెంబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):**ములుగు జిల్లా ములుగు మండలంలోని శ్రీనగర్ గ్రామం ఎర్ర మట్టి రవాణాతో ఎరుపెక్కింది. నిత్యం ఈ గ్రామం గుండా వేలటన్ను ల ఎర్ర మట్టిని తరలిస్తుండడంతో గ్రామ పరిసరాలన్నీ ఎర్ర మట్టి, దుమ్ము ధూళితో నిండిపోయి కలుషితమయ్యాయి. దీనితో గ్రామ ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు . గ్రామంలో ఉన్న ఇండ్లు మాత్రమే కాకుండా పంట పొలాలు సైతం ఎర్ర మట్టితో కప్పబడటంతో సరైన దిగుమతి పొందకుండా రైతులు భారీ నష్టాలను చూస్తున్నారు. ఈ సమస్యపై అధికారులు స్పందించి సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## కాంగ్రెస్ నాయకులు చిట్టి ఆనంద రెడ్డితో కలిసి, కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే..




**ఇల్లంతకుంట, డిసెంబర్ 14 (పీసీడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి ఆనందరెడ్డి తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు...



**శంకరపట్నం, డిసెంబర్ 14 (పీసీడబ్ల్యూ న్యూస్):** శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు.మొలంగూర్ గ్రామంలో మూడు పాఠశాలలకు కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి 11 లక్షల పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరై కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. పాఠశాలలో భోజనశాలను పరిశీలించి విద్యార్థులకు రుచికరమైన భోజనం వడ్డించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, కొత్తగట్టు మత్స్య గిరింద్ర స్వామి దేవస్థానం చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేరేళ్ల సంతోష్,గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాయపడ్డ టీవీ9 జర్నలిస్ట్‌కు పరామర్శించిన పలు యూనియన్ నాయకులు..

**హైదరాబాద్, డిసెంబర్ 14 (పీసీడబ్ల్యూ న్యూస్):** మోహన్ బాబు దాడిలో గాయపడిన టీవీ–9 జర్నలిస్టు, మిత్రుడు రంజిత్‌ను హైదరాబాద్‌లోని సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో పరామర్శిస్తున్న (TWJF) ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు బి రాజశేఖర్, (HUJ) అధ్యక్షులు బి.అరుణ్ కుమార్ తదితరులు.



## నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి...





**బెజ్జంకి, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** మానకొండూరు నియోజకవర్గం బెజ్జంకి మండలం దాచారం గ్రామంలో ఈజీఎస్ నిధులతో చేపట్టిన సిసిరోడ్డు మరియు ప్రభుత్వ పాఠశాలలో కిచెన్ షెడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ. అనంతరం బెజ్జంకి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల మైదానంలో జరిగిన మండల స్థాయి సీఎం కప్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ సర్టిఫికెట్స్ మరియు బహుమతులు అందించారు.

## కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి నియోజకవర్గంలో పర్యటన వివరాలు

- అధికారికంగా విడుదల చేసిన ప్రకటన



**తొర్రూరు ప్రతినిధి,డిసెంబర్13(పిసిడబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గం లోని పలు ప్రాంతాలలో నేడు ఖరారైన పర్యటన వివరాలు. 14వ తేదీ ఉదయం 8:00గం' నుండి 10:30ని" వరకుతొర్రూర్ క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. ఉదయం 10:30 గంటలకు తొర్రూర్ మండల కేంద్రంలోని నూతన డెంటల్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనున్నారు. తదుపరి11:00గంలకు తొర్రూర్ మండల కేంద్రంలోని నూతన గాంధీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.రాయపర్తి మండలంలో 11:30గం'లకు మైలారం గ్రామానికి చెందిన చిర్ర మల్లయ్య సతీమణిని పరామర్శించనున్నారు.చివరిగా 12:0గం'లకు కిష్టపురం క్రాస్ రోడ్ లో గల వీ ఆర్ గార్డెన్ లో జరగనున్న వివాహ కార్యక్రమంలో పాల్గొంటారు.

## వీరభద్ర స్వామి ఆలయ నూతన చైర్మన్‌గా కొర్ను రవీందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం



**కురవి, డిసెంబర్13(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం శుక్రవారం ఆలయ మండపంలో అట్టహాసంగా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఆర్.సమత నేతృత్వంలో ప్రమాణ స్వీకారం చేయించారు. సభ్యులు అందరు ప్రతిజ్ఞ చేశారు. సభ్యుల ఏకగ్రీవ తీర్మానంతో ఆలయ చైర్మన్ ను ఎన్నుకున్నారు.అనంతరం ఆలయ చైర్మన్ గా దేవస్థానం సన్నిధిలో గల చైర్మన్ కార్యాలయంలో వేద పండితుల మంత్రోత్సవాల నడుమ వేదాఆశీర్వాదాలతో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో కురవి మండలం నేరడ గ్రామానికి చెందిన కొర్ను రవీందర్ రెడ్డి చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు,గ్రామ ప్రజలు, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం గౌడ్,చందు నాగన్న,నజీర్, ఇరుగు వెంకన్న,ఉపేందర్, కోర్ను కృష్ణారెడ్డి,నూకల మల్లయ్య దిలీప్,జనార్ధన్,మాజీ జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి,గుండ్రాతిమడుగు సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి,తదితరులు ఘనంగా సత్కరించారు.

## చిలుక్కోయాలపాడులో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభం

- ఇందిరమ్మ ఇండ్ల యాప్‌ను ప్రారంభించిన గ్రామ పార్టీ అధ్యక్షులు ఊడుగుల వెంకన్న




**మహబూబాబాద్, డిసెంబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** సిరోల్ మండల చిలుక్కో యాలపాడు గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని చిలుక్కోయాల పాడుగ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊడుగుల వెంకన్న శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల యాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సొంత ఇంటి కల నెరవేరేలా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ యొక్క పథకాన్ని చేపట్టిందని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తుందని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో కేవలం నియోజకవర్గానికి 1100 నామమాత్రానికే కానీ ఏ ఒక్క గ్రామానికి కూడా డబుల్ బెడ్రూమ్ ఇల్లు కేటాయించలేదని, కానీ గత సంవత్సరం ఏర్పడిన ప్రజా ప్రభుత్వం నేడు ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి వారి సొంత స్థలాలలో నిర్మించబోతుందని, నేరుగా లబ్ధిదారుని ఎకౌంట్లో నగదును నాలుగు విడుదలగా జమ చేర్చబోతుందని, అన్నారు. దీనికి సంబంధించిన పత్రాలను అధికారులకు చూపెట్టి వివరాలను తెలియపరచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిరోల్ మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, బుడిగం లక్ష్మీనారాయణ, గ్రామ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాగటి ప్రభాకర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి యాకూబ్ పాషా, ఆశా టీచర్ అనిత, గ్రామ కాంగ్రెస్ నాయకులు చిలకపల్లి కృష్ణ, కాంగ్రెస్ నాయకురాలు మేకల సరోజన, తదితరులు పాల్గొన్నారు.


## ప్రజా వైద్యానికి ప్రాధాన్యత

- తిమ్మాపూర్ మండలవాసులకు చేరువలో 108 అంబులెన్స్ సేవలు
- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**తిమ్మాపూర్, డిసెంబర్ 14 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండల ప్రజలకు 108 అంబులెన్స్ సేవలు చేరువయ్యాయని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంజూరైన అంబులెన్స్ వాహనానికి ఎమ్మెల్యే పచ్చజెండా ఊపి ప్రారంభించారు.మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్యం అందించడానికి రాష్ట్రవ్యాప్తంగా 250 నూతన అంబులెన్స్ వాహనాలను సమకూర్చిందన్నారు. అందులో భాగంగానే తిమ్మాపూర్ మండలానికి కూడా నూతన అంబులెన్స్ రావడం, ఈ వాహనంలో అన్ని రకాల అధునాతన సదుపాయాలు కలిగి ఉండటం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. 24 గంటలు అందుబాటులో ఉండే అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అత్యవసర పరిస్థితులల్లో అందించే అంబులెన్స్ సేవలు రోగి ప్రాణాన్ని నిలుపుతాయన్నారు. అవసరమైనప్పుడు మాత్రమే 108 కు ఫోన్ చేయాలే తప్పా ఆకతాయి పనుల కోసం మాత్రం కాల్ చెయొద్దన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా నిరుపేద ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందించడానికి 10 లక్షల వరకు పొందగలిగే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటరమణ, వైద్యులు డాక్టర్ అరుణ, డాక్టర్ కిరణ్, డాక్టర్ సాహితి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, ఎస్.కొండల్ రావు, కుంట రాజేందర్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, పోలు రాము, పోలు రమేశ్, ముస్కుల లక్ష్మారెడ్డి, నగునూరి శ్రీనివాస్, బుర్ర వంశీ,తాళ్ల కిరణ్, దొనపాటి మధుసూదన్ రెడ్డి, ఎన్.మహేశ్, చిలుకూరు అనిల్, పైడిపల్లి స్వామి తోపాటు అంబులెన్స్ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ మీడియా జర్నలిస్ట్‌ల పలు సమస్యలపై DPROకు వినతి




**కరీంనగర్ జిల్లా, డిసెంబర్ 14 (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిజంను ఫోర్త్ ఎస్టేటగా పిలుస్తారని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు ధీటుగా డిజిటల్ మీడియా వచ్చేసిందని గతంలో ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులము అయినా మేము డిజిటల్ మీడియాలోకి వచ్చి ఇండిపెండెంట్ జర్నలిస్టులుగా పనిచేస్తున్నామని డిజిటల్ మీడియా జర్నలిస్టులకు సామాజిక భద్రత కొరవడిందని, అంతే కాకుండా ప్రభుత్వం నుండి ఆదరణ కూడా కరువైందని, ఇప్పుడున్న పరిస్థితుల రీత్యా డిజిటల్ మీడియా జర్నలిస్టులు వార్తలను సేకరించి ఎప్పటికప్పుడు క్షణాలలో డిజిటల్ మీడియా ద్వారా ప్రజలకు సమాచారాన్ని చెరవేస్తున్నారని డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు చాలా మంది తెలంగాణ ఉద్యమ వార్తలను కవరేజ్ చేసిన వాళ్ళే, హక్కుల సాధనకోసం డిజిటల్ మీడియా జర్నలిస్టు యూనియన్ (DMJU) పనిచేస్తుందని ఐక్యత, ఆచరణ నినాదంతో పనిచేస్తున్నామని, కావున డిజిటల్ మీడియాకు చట్టబద్ధత కల్పించాలని, డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న వారిని జర్నలిస్టులుగా గుర్తించాలని, డిజిటల్ మీడియా జర్నలిస్టు పిల్లలకు అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా ప్రైవేటు విద్యా సంస్థలలో 50% ఫీజు రాయితీ కల్పించాలని, అలాగే అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఇండ్ల స్థలాలు కేటాయించాలని, సామాజిక భద్రత కోసం మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్‌ల సాధనకోసం DMJU కృషి చేస్తుందని, డిజిటల్ మీడియా జర్నలిస్టు ల సమస్యలని వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా (DMJU) అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము గణేష్ జిల్లా కలెక్టర్ కు మరియు DPROకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కొమ్ము గణేష్ తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు సంతోష్, దాసరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల వైద్యానికి సర్కార్ ఆసరా...

- మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి...





**మానకొండూర్, డిసెంబర్ 14 (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రులలో ఖరీదైన వైద్యం పొందే నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ప్రభుత్వం అందించే సహాయం ఆసరాని స్తోందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మానకొండూర్ మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి వైద్యం పొందలేని వారు అవసరమైన సమయంలో సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఆడపిల్లల పెళ్లిళ్లు చేయడం గుదిబండగా మారిన తల్లిదండ్రులకు కళ్యాణ లక్ష్మి. షాదీ ముబారక్ ద్వారా అందజేస్తున్న సహాయం మేలు చేకూరుస్తున్నదని ఆయన చెప్పారు. మండలంలోని 53 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ కింద 14.10 లక్షల రూపాయల సహాయం అందజేయడమే కాకుండా 63 మందికి కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ కింద 63.07 లక్షల రూపాయల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీవీ వరలక్ష్మి, తహశీల్దార్ రాజేశ్వరి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రాచారి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, పడాల శంకరయ్య, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, సాయిరి దేవయ్య, మహేందర్, సహదేవ్, గసికంటి సంపత్, బాబురావు, గొల్లెన కొమురయ్య , మాషం రామకృష్ణ , తాళ్ల నరేశ్, కనకం అశోక్, కోంద్ర సురేష్, ముక్కెర సతీష్, మడుపు ప్రేమ్ కుమార్, నల్ల శ్రీనివాస్, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన అందరికీ అందే విధంగా కృషి చేయాలి

- కాంగ్రెస్ పార్టీ నాయకులందరు క్షేత్రస్థాయిలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేయాలి: ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి





**తొర్రూరు ప్రతినిధి, డిసెంబర్ 13(పీసీడబ్ల్యూ న్యూస్):** శుక్రవారం పాలకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాలకుర్తి మండలంలోని, వివిధ గ్రామాల నాయకులతో కలిసి మండల స్థాయి సమీక్షా సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్ని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేసినా ఎమ్మెల్యే యశస్వినీ ఝాన్సీ రెడ్డి .ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించే విధంగా కృషి చేయాలని అన్నారు.పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనే విధంగా కార్యకర్తల ప్రోత్సహించాలని పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అందరి పైన ఉందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అందరూ సమన్వయంతో పని చేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలనీ తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలలోకి తీసుకొని వెళ్లి అందరికీ అవగాహన కల్పించాలని కోరారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకొని పనిచేయాలని కార్యకర్తలకు, నాయకులకు దిశా నిర్దేశం చేశారు.ఎమ్మెల్యే వెంటఏఎంసీ మార్కెట్ చైర్మన్ లు అనుమాండ్ల తిరుపతి రెడ్డి, మంజుల భాస్కర్, బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, సీనియర్ రాఘవరావు, ముఖ్య నాయకులు, గ్రామ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 19 ఇందిరాపార్క్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి

- గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్

**తొర్రూరు ప్రతినిధి, డిసెంబర్ 13(పీసీడబ్ల్యు న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గొల్ల కురుమలకు రెండో విడత గొర్ల పంపిణీ చేస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిసెంబర్ 19న ఇందిరాపార్క్ వద్ద గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జిఎంపిఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాను గొల్ల కురుమలు గొర్రెల పెంపకం దారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిఎంపిఎస్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మండల కేంద్రంలోని జిఎంపిఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అశోక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం మొదటి విడత పంపిణీ చేసి రెండో విడత పంపిణీ చేయకుండా మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గొల్ల కురుమలు అధిక మెజారిటీతో గెలిపించుకున్నారని ఎన్నికల హామీగా రెండో విడత పంపిణీ చేస్తానని చెప్పి ఏడాది గడిచినా కూడా నేటికీ రెండో విడత గొర్ల పంపిణీ చేయకుండా గొల్ల కురుమలను విస్మరించిందని విమర్శించారు. గత ప్రభుత్వమే విస్మరించిందని ఈ ప్రభుత్వాన్ని గెలిపిస్తే దొందూ దొందేఅన్న తీరుగా కాంగ్రెస్ ప్రభుత్వ తీరు ఉందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రెండో విడత గొర్రెల పంపిణీగా లబ్ధిదారుల వ్యక్తిగత అకౌంట్లోకి 2 లక్షల రూపాయల నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో ప్రజాభవన్ ముట్టడి చేయడానికి కూడా వెనకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మహబూబాబాద్ జిల్లాలోని గ్రామాల సొసైటీ అధ్యక్షులు గొర్ల కాపర్లు గొల్ల కురుమలు డిసెంబర్ 19న ఇందిరాపార్క్ ముందు నిర్వహించే ధర్నాను అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య, తొర్రూరు మండల అధ్యక్షులు ఎద్దు ఐలయ్య, జిఎంపిఎస్ నాయకులు చేను రామకృష్ణ, సర్వి నాగరాజు, గజ్జి యాకయ్య, బొమ్మసాని అశోక్, మధు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలన...

- రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బీఆర్ఎస్
- మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి

**శంకరపట్నం, డిసెంబర్ 14 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తోందని మానకొండూరమ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. శుక్రవారం శంకరపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో సీఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి-షాదీ ముబారక్ చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఆశలను వమ్ము చేసిందని, వారి ఆకాంక్షలను పట్టించుకోకపోవడం వల్లనే ఆ పార్టీని పక్కన బెట్టి కాంగ్రెస్ పార్టీకి పట్టం గట్టారన్నారు. బీఆర్ఎస్ ఏలుబడిలో వ్యవస్థలన్నీ విచ్ఛిన్నమయ్యాయని, ముఖ్యంగా ఆర్థిక వ్యవస్థను కోలుకోని విధంగా దెబ్బతీశారని ఆయన విమర్శించారు. ఆర్థికంగా పరిష్ఠిగా ఉన్నరాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఆయన దుయ్యబట్టారు.





గత ప్రభుత్వంలో 3 లక్షల కోట్ల రూపాయల అప్పు ఉందని కాగ్ నివేదికను చూపిస్తున్న మాజీ మంత్రి హరీష్ రావు కార్పొరేట్ సంస్థల నుంచి తీసుకున్న అప్పులను గురించి చెప్పకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేనప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణ మాఫీ చేసిందని ఆయన గుర్తు చేశారు. తమది రైతు ప్రభుత్వమని డాంభికాలు పలికిన బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతులకు రుణమాఫీ ఎందుకు చేయలేకపోయారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సూటిగా ప్రశ్నించారు. విశ్వసనీయతను కోల్పోయిన బీఆర్ఎస్ నేతల మాటలను నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్నారు. ఈ కార్యక్రమంలో శంకరపట్నం మండల అభివృద్ధి అధికారి కృష్ణప్రసాద్, ఉప తహసీల్దార్ మల్లేశం, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్స, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, అంతగిరి వినయ్, మొలంగూరు సదానందం గౌడ్, బండారి తిరుపతి, కూరెల్లి ప్రశాంత్, ఇసాముద్దీన్, అనిల్,ఆడెపు అజయ్,గట్టు తిరుపతి గౌడ్, ఆరీఫ్, ప్రవీణ్, గుర్రం బుచ్చయ్య, పాల్గొన్నారు.

# విభజన చట్ట హామీ ప్రకారం బయ్యారంలో ఉక్కు పరిశ్రమను నిర్మాణం చేయాల్సిందే

- ఉక్కు పరిశ్రమ సాధన కమిటీ కన్వీనర్ గౌని ఐలయ్య



**బయ్యారం,డిసెంబర్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బయ్యారంలో ఉక్కు పరిశ్రమ స్థాపన సాధ్యం కాదని రాతపూర్వక సమాధానంలో పేర్కొనడం ఇది అత్యంత హాస్యాస్పదమైనది. విభజన చట్టంలో పొందుపరిచిన నాడు ముడి ఖనిజ నిల్వల ప్రస్తావనే రాలేదు. ఉక్కు పరిశ్రమ స్థాపనకు ఖనిజ నిల్వలకు సంబంధం లేదు. ఖనిజం వుంటేనే ఉక్కు పరిశ్రమ పెట్టాలనే నిబంధన ఏమీ లేదు. విశాఖపట్నం ఉక్కు పరిశ్రమకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి ముడి ఖనిజాన్ని కేటాయించలేదు. 600 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఛత్తీస్ఘడ్ రాష్ట్రం నుండి ముడి ఇనుప ఖనిజాన్ని 400 కిలోమీటర్ల దూరంలో వున్న బయ్యారం సమీపంలోని మాదారం నుండి డోలమైట్ ను,భద్రాద్రి జిల్లా నుండి బొగ్గును తీసుకెళుతూ విశాఖపట్నం ఉక్కు పరిశ్రమ లక్షల కోట్ల రూపాయల లాభాలను గడిస్తుంది. బయ్యారానికి చత్తీస్ ఘడ్ ఇనుప ఘనులు 200 కిలోమీటర్ల లోపే వుంటాయి. 15కిలో మీటర్ల దూరంలో మాదారం డోలమైట్,25కిలోమీటర్ల దూరంలో ఇల్లందు బొగ్గు ఘనులు వున్నాయి. దీని ప్రకారం బయ్యారం ఉక్కు పరిశ్రమకు చత్తీస్ ఘడ్ నుండి ముడి ఖనిజాన్ని తెచ్చుకొన్నా విశాఖ స్టీల్స్ కంటే ఎక్కువ లాభాలు వస్తాయి. అన్ని వనరులు ఉన్న బయ్యారం ఉక్కు పరిశ్రమను కుంటి సాకులతో ఎగవేయడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చూస్తున్నది. అందులో భాగమే కిషన్ రెడ్డి ప్రకటన. అసలు దేశంలో ప్రభుత్వ రంగ పరిశ్రమలను పెట్టడానికే బిజెపి సిద్ధంగా లేదు. ఉన్న పబ్లిక్ రంగ సంస్థలనే ప్రైవేటు వాళ్లకు కట్టబెడుతున్నారు. తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంతకు ముందు కూడా బయ్యారంలో ఉక్కు పరిశ్రమ సాధ్యం కాదు అని ప్రకటించాడు. విభజన చట్టంలో పేర్కొన్న తెలంగాణ హక్కు అయిన బయ్యారం ఉక్కు పరిశ్రమని సాధించటానికి కృషి చేయాల్సిన మంత్రి కిషన్ రెడ్డి ఉక్కు పరిశ్రమ సాధ్యం కాదని ప్రకటించటం బాధ్యత రాహిత్యం. బయ్యారం ఉక్కు పరిశ్రమ తెలంగాణ ప్రజలు సాధించుకున్న చట్టబద్ధమైన హక్కు. అది సాధ్యం కాదు అని ప్రకటించే హక్కు, అధికారం కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేదు. చట్ట ప్రకారం విధిగా బయ్యారం ఉక్కు పరిశ్రమను నిర్మించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉంది. ఇలాగే కుంటి సాకులు చెబుతూ ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేయకుండా తప్పించుకుంటే బిజెపి తగిన మూల్యం చెల్లించక తప్పదని,బయ్యారం ఉక్కు పరిశ్రమ సాధన కమిటీ కన్వీనర్ గౌని ఐలయ్య అన్నారు.

# ఉక్కు పరిశ్రమతో యువతకు ఉపాధి కల్పించాలి

- తెలంగాణ గిరిజన సంఘం(టిజిఎస్)డిమాండ్



**బయ్యారం, డిసెంబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని వెంటనే ఏర్పాటు చేసి జిల్లాలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఈ విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బానోత్ వెంకన్న నాయక్ , భూక్య హరి నాయక్ తెలిపారు. ప్రజా సమస్యల అధ్యయనం లో భాగంగా బయ్యారం మండలంలోని కొత్తగూడెం, లింగగిరి తండా, బాలాజీ పేట, సంతులాల్ పోడ్ తండా గ్రామంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కిషన్ రెడ్డి చేసిన ప్రకటన ప్రజలను ప్రక్కదోవ పట్టించే విధంగా ఉందని అన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ విభజన చట్టంలో పేర్కొన్నారని, కానీ దానిని ఏర్పాటు చేయడంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యాన్ని చేసిందని తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కూడా ఉక్కు పరిశ్రమ పట్ల సరియైన శ్రద్ధ చూపడం లేదని అన్నారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవకాశాలు లేవని చెప్పడం అనేది బిజెపి ప్రభుత్వం విభజన హామీని తుంగలో తొక్కి నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తుందని అన్నారు. గతంలో ఇక్కడ ఇనుప ఖనిజ నిల్వలు ఉన్నాయని ప్రభుత్వం నివేదిక సమర్పించిందని అయినా దానిని పక్కనపెట్టి ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు విషయంలో ప్రభుత్వాలు తగిన శ్రద్ధ వహించడం లేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయకపోతే రాబోయే కాలంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా దశలవారీ పోరాటాలు నిర్వహిస్తామని, మిలిటెంట్ పోరాటానికి సన్నద్ధం అవుతుందని వెల్లడించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం గిరిజన సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో పలు అధ్యయన బృందాల ద్వారా సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వేల ద్వారా వచ్చిన సమస్యలపై రాబోయే కాలంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ సర్వే కార్యక్రమంలో గిరిజన సంఘం మండల నాయకులు భూక్యా వెంకటేశ్వర్లు, శోభన్ నాయక్ , మన్సూర్ నాయక్ గ్రామ కార్యదర్శి సతీష్ , మోహన్ , బద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంలో స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలి

- అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం




**నర్సంపేట, డిసెంబర్ 13(పీసీడబ్ల్యూ న్యూస్):** (ఎఐపీకేఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెచ్చల రంగారెడ్డి దేశంలోని రైతాంగం పట్ల, వ్యవసాయ రంగ అభివృద్ధి పట్ల కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వ్యవసాయ రంగంలో స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెచ్చల రంగారెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి చంద్రన్నలు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శుక్రవారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో ఏ.ఐ. పీకేఎస్.వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశం మైదంపాణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కెచ్చల రంగారెడ్డి, చంద్రన్నలు మాట్లాడుతూ రాష్ట్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఒక క్వింటల్ వరి ధాన్యానికి తరుగు పేరిట 5 నుండి 7 కిలోల చొప్పున తీస్తూ రైతులను నిలువున దోచుకుంటున్న అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, పోడుభూమి పట్టాలు లేని రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా అనేక ఆంక్షలు విధిస్తూ పోడు రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యానికి ప్రకటించిన 500 రూపాయల బోనస్ ను దొడ్డు ధాన్యానికి కూడా వర్తింప చేయాలని అన్నారు. వరి, పత్తి ,మొక్కజొన్న, మిర్చి, ఇతర అన్ని రకాల పంటలకు పంట బీమా పథకాన్ని, అలాగే రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధర గ్యారెంటీ చట్టాన్ని అమలు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అలాగే రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 15,000 వేల రూపాయలు ఇస్తానని చెప్పిన హామీని వెంటనే అమలు చేయాలని, లేకపోతే రైతు కూలీలంతా సంఘటితమై ఢిల్లీ తరహాలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఏఐపికెఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి, జిల్లా నాయకులు ధార లింగన్న,కత్తుల కొమురయ్య,గటికొప్పుల రవి, కుమార్,యాకన్న,మల్లేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి

- తహసీల్దార్ కార్యాలయం ముందు ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా




**గార్ల, డిసెంబర్ 13 (పీసీడబ్ల్యూ న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న ఇచ్చిన వాగ్దానాలలో అర,కోర తప్ప ఏ ఒక్క హామీలను అమలు చేయలేని పరిస్థితి రాష్ట్రంలో ఉందని అఖిల భారత రైతు కూలీ సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి సక్రు అన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని చెప్పి అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో గార్ల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం జి సక్రు ప్రసంగిస్తూ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు విముక్తులను చేస్తామని,మూడు విడతలలో రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం అరకొరగా మాఫీ చేసి ఇక చేతులు దులుపుతున్నట్లు కనబడుతుందని , ఐదు లక్షలకు పైచిలుకు రైతుల రుణాల మాఫీ కాలేదని, అనేక మంది రైతులు రోడ్లమీద కొచ్చి ఆందోళన నిర్వహిస్తున్న పరిస్థితి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించినట్లుగా ప్రతి మహిళకు 2500 ఇవ్వలేదు, గ్యాస్ డబ్బులు ఎకౌంట్లో పడటం లేదు , కౌలు రైతులను గుర్తించడం లేదని, వారికి ఇస్తానన్న 15 వేల రూపాయలు ఇవ్వడం లేదని, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఐదు లక్షల మంది ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారని, మరోవైపు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లా మొత్తంగా పంట నష్టం జరిగిందని, రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా ప్రకటించినా కానీ నేటి వరకు రైతులకు నష్టపరిహారం చెల్లించలేదని, తెగిన కుంటలు ,చెరువులు, రోడ్ల మరమ్మతులు కూడా సక్రమంగా పూర్తి చేయలేదని, ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని, మండలంలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గార్ల మండల కార్యదర్శి మట్టపల్లి వీరభద్రం, పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ గణేష్, న్యూ డెమోక్రసీ గార్ల మండల నాయకులు, పీవైఎల్ మండల కార్యదర్శి బి మంగీలాల్, అఖిల భారత రైతు కూలి సంఘం మండల ఉపాధ్యక్షులు మాలోతు మాన్య, గొల్ల మాధవరావు, పాలెపు వెంకటేశ్వర్లు, భద్రాజి, అజయ్, శ్రీను, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# లాడ్జిలలో గుట్టుచప్పుడు కాకుండా నడుస్తున్న అసాంఘిక కార్యకలాపాలు




**జగిత్యాల, డిసెంబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాలలో గుట్టుగా నడుస్తున్న వ్యభిచారం కొన్ని లాడ్జ్ లో గతకొన్ని రోజులుగా గుట్టు చప్పుడుకాకుండా నడుస్తున్న వ్యభిచారం... గంటకు 1000 నుండి 2000 తీసుకోనిఎలాంటి ప్రూఫ్స లేకుండా రూం ఇస్తున్నారు. వారి అవసరాలు తీరినక రూంవెకైట్ చేస్తున్నారు. రూం తీసుకోని ఉన్నవారికి కావాలి అంటే వారికి అమ్మయిలని పంపిస్తూ గుట్టు చప్పుడు కాకుండా వ్యాభిచారణి నిర్వహిస్తున్నారు. చుట్టుపక్కన వారు చెప్పిన కూడా ఆ లాడ్జ్ యాజమాన్యం వారిలో ఎలాంటి మార్పులేదు. ఇలా చెయ్యడం వల్ల చుట్టు ప్రక్కన ఉండేవారికి చాలా ఇబ్బందిగా అలాగేచుట్టు పక్కకే ఉన్నా కాలేజీకి వెళ్ళేవారికి ఇబ్బంధులు తాలెత్తుతున్నాయి. పోలీస్ అధికారులు వీటిపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# తల్లిదండ్రుల కోల్పోయిన పిల్లలకు 20వేల ఆర్థిక సహాయం

- కురవి ఎస్ఐ గండ్రాతి సతీష్



**కురవి, డిసెంబర్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం లోని బలపాల గ్రామానికి చెందిన సుమలత, నాగమణి పిల్లలు తల్లిదండ్రులను కోల్పోయి ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతూ అమ్మమ్మ ఇంట్లో ఉంటూ చదువుకుంటున్నారు. వారికి కురవి ఎస్ఐ సతీష్ ధైర్యం చెప్పి, భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు వచ్చినా మీకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మంచిగా చదువుకోని పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగి మనమే పదిమందికి ఆదర్శంగా నిలవాలని కోరారు..వారికి పండ్లు, 20వేల రూపాయలు సహాయం అందజేసిన కురవి ఎస్ ఐ సతీష్ ఎఎస్ ఐ లు వెంకన్న,సదయ్య, హెచ్ సీ వెంకటయ్య, పిసిలు భద్రు, రమేష్, కాశీరాం, యాకేష్, డబ్ల్యుపిసీ శ్రావణి పోలీస్ బృందానికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# నర్సంపేట నుండి అరుణాచలంకి ప్రత్యేక బస్సులు

- డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ



**నర్సంపేట, డిసెంబర్ 13(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు శుభవార్త తేది 20 శుక్రవారం సాయంత్రం నర్సంపేట నుండి 23 సోమవారం వరకు 4 రోజులు అరుణాచలం గిరి ప్రదక్షనకు 36సీట్లు గల సూపర్ లగ్జర్ బస్సు ను ప్రారంభించనున్నట్లు నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ఒక ప్రకటనలో తెలియజేసారు. నర్సంపేట నుండి బీచుపల్లి హనుమాన్ టెంపుల్ జోగులాంబ అమ్మవారి టెంపుల్ కాణిపాకం వినాయక టెంపుల్ వెల్లూరు గోల్డెన్ టెంపుల్ అరుణాచలం గిరి ప్రదక్షణ దర్శనాల అనంతరం తిరుగు ప్రయాణం కలదు. కావున ఇట్టి సదావకాశాన్ని ప్రజలు వినియోగించుకోగలరు అని కోరారు సంప్రదించు నంబర్లు 9959226052, 8919313229 మరియు 9989038476.

# రాజకీయ హత్యలను వెంటనే ఆపాలి

**• సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ, కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రబాకర్ డిమాండ్ • చత్తీస్ ఘడ్‌లో జరిగిన ఎన్ కౌంటర్‌కు ఖండన • రాష్ట్ర పర్యాటనకు కేంద్ర హెూమంత్రి వస్తున్న సందర్భంలో రక్తంతో స్వాగతించడాన్ని తప్పుపట్టిన ప్రబాకర్**

**హైదరాబాద్, డిసెంబర్-13, (పిసిడబ్ల్యూ న్యూస్):** నారాయణ పూర్, బీజాపూర్ జిల్లా సరిహద్దు దండకారణ్యం లో 12 మంది మావోయిస్టులను కాల్చి చంపడాన్ని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ, కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రబాకర్ తీవ్రంగా ఖండించారు. బీజేపీ చత్తీస్ ఘడ్ ప్రభుత్వం ఎన్ కౌంటర్ల పేరుతో రాజకీయ హత్యలకు పాల్పపడడాన్ని వెంటనే ఆపాలని 2024, డిసెంబర్-13, శుక్రవారం రోజు డిమాండ్ చేశారు. అమిత్ షా మధ్యభారత దేశంలో ఆదివాసీల నెత్తుటి ఏర్లు పారిస్తున్నాడని ఆరోపించారు. 15 న కేంద్ర హెూం మంత్రి అమిత్ షా బస్తర్ పర్యటనకు ముందే ఈ బూటకపు ఎన్కౌంటర్ జరిపి నెత్తుటి ఏర్లతో స్వాగతం పలకడాన్ని తప్పుపట్టారు. ఇలాంటి భూటకపు ఎన్ కౌంటర్ల వెనుక అమిత్ షాను సంతోష పెట్టే కుట్రలో బాగంగానే మిలటరీ, పోలీసు బలగాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం 12 మందిని రాజకీయ హత్యలకు గురిచేసిందని పేర్కొన్నారు. దీంతో దంతెవాడ, నారాయణపూర్, కొండగొవ్, బస్తర్ జిల్లాలో అర్ధ సైనికుల చేతిలో దండకారణ్యం లోని ఆదివాసి బిడ్డలు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కు బిక్కు మంటూ ఉన్నారని,డి ర్ జి, ఏస్ట్ ఎఫ్, సి ఆర్పీ ఎఫ్, సాయుధ బలగాలు అడివి ప్రాంతాన్ని చుట్టూ ముట్టి మట్టుపెట్టే క్రమంలో నాటి కాంగ్రెస్ హయాంలో మరణించిన మావోయిస్టుల సంఖ్య కంటే బీజేపీ ప్రభుత్వ హయంలో కేవలం ఒకే ఏడాదిలోనే 220 మంది మావోయిస్టులను బీజేపీ ప్రభుత్వహయాంలోనే జరిగాయాని అన్నారు. దండకారణ్యంలో ఉన్న అపారమైన అడివి సంపదను, అధాని, అంబానీ, విదేశీ కార్పొరేట్ కంపెనీలకు మానవ రహిత అడివినీ ఇచ్చేందుకే అడివికి, ఆదివాసీలు అండగా ఉన్న మావోయిస్టులను చెంపేందుకే "ఆపరేషన్ కాగర్" పేరుతో బీజేపీ ప్రభుత్వం అడవి ఆదివాసీ బిడ్డలనే చంపుతున్నదని, ఈ బూటకపు ఎన్కౌంటర్ లపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి ఈ చావులకు కారణమైన పోలీస్ వారిపై హత్య నేరం కింద కఠినంగా శిక్షించాలని కోరారు. ఆదివాసీ బిడ్డ అయిన మంత్రి దనసరి సీతక్క ఇలాకాలో జరిగిన ములుగు ఏటూరు నాగారం, శుక్రవారం రోజు జరిగిన దండకారణ్యంలో 12 మంది ఆదివాసీ బిడ్డల చావులపై తక్షణం అత్యున్నత స్థాయిలో విచారణకు ఆదేశించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రభాకర్ పంపిన పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు.



## పోడు భూములను అటవి శాఖకు కెటహించటాన్ని నిలుపుదల చేయాలి

**- తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ కుడిమెత తిరుపతి**




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా లోని ఏజెన్సీ మండలములైన కాసిపేట, దండేపల్లి, జన్నారం మరియు నాన్ ఏజెన్సీ మండలాలైన చెన్నూరు ,కోటపల్లి,వేమనపల్లి మండలాల్లో ని గ్రామ పంచాయతీ ల పరిధిలో సాగుచేస్తున్న పోడు భూములకు ఎలాంటి అనుమతులు లేకుండా పెస చట్టం ప్రకారం గ్రామ సభలు నిర్వహించకుండా అటవీ శాఖ కు వేల ఎకరాల్లో భూములు కేటాయిస్తూన్నారని, దీని వలన కేవలం పోడు వ్యవసాయం పైనే ఆధారపడిన ఆదివాసీ గిరిజన రైతు కుటుంబాలు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొని రోడ్డు పాలు అవుతున్నాయని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కో-కన్వీనర్ కుడిమెత. తిరుపతి మంచిర్యాల జిల్లా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వం పై మండిపడ్డారు. ఈ భూ కేటాయింపులను వెంటనే ఆపి ఆదివాసీ గిరిజన రైతుల కుటుంబాలకు న్యాయం చేసి ఆదుకోవాలని కోరారు. అలాగే అటవీశాఖ మరియు రెవెన్యూ శాఖ అధికారులు వీరి భూములకు రక్షణ కల్పించాలని కోరారు. అదేవిదంగా దండేపల్లి మండలం లోని ముత్యంపేట గ్రామంలో లోని సర్వే నెంబర్ 17 గల ప్రభుత్వ భూమిని ఆదివాసీ గిరిజన కుటుంబాలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. సర్వే నెంబర్ 18లో అక్రమంగా నిర్మించుకున్న ముద్దసాని వేణు రైస్ మిల్లుని వెంటనే సీజ్ చేయాలని, కాసిపేట మండలంలోని తిరుమలపూర్ గ్రామంలోని ఆదివాసుల భూములను లాక్కోడం సరికాదని ఇలాంటి చర్యలను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు. లేనియెడల భారీ సంఖ్యలో ఆదివాసీ 9 గిరిజన సంఘాల నాయకులతో పాటుగా గిరిజన కుటుంబాల తో కలిసి జిల్లా కలెక్టరేట్ ముట్టడి చేస్తూ మహా ధర్నా, రాస్తారోకో కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఆదివాసీ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర కో-కన్వీనర్ కుడిమెత. తిరు పతి, తోటి సేవా సంఘం రాష్ట్ర నాయకులు మర్సకొల. బాపు రావ్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు జేక. శేఖర్, ప్రధాన కార్య దర్శి కనక రాజు,తోటి సేవ సంఘం మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్సింగ. వెంకటేష్ ,కోయ సేవా సం ఘం జిల్లా అధ్య క్షుడు ఆలం. బాపు,తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్య క్షుడు ఆత్రం. వెంకట రాజం, దండేపల్లి మండల ప్రధాన కార్యద˘ర్శి తట్ర. అర్జున్, కాసిపేట మండల అధ్యక్షుడు సంద్ర. భూమ య్య, ప్రధా న కార్యదర్శి కుర్సింగతిరుపతితోపాటుగా పలువురు పాల్గొన్నారు.

# నేటి నుండి 20 ఏళ్ళ మానవ వికాస వేధిక ఉత్సవ సభలు

**• రెండు రోజులపాటు హైదరాబాద్, బాటాసింగారంలోని హ్యూమనిస్ట్ సెంటర్ లో జరుగనున్న సభలు**

**హైదరాబాద్ డిసెంబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** మానవ వికాస వేదిక స్థాపించి, 20 ఏళ్ళైన సందర్భంగా 2024 డిసెంబర్ 14,15 తేదీలలో, హైదరాబాద్ లోని హ్యూమనిస్ట్ సెంటర్ లో ఉత్సవ సభలను నిర్వహిస్తున్నది. ఈ సభలలో సంస్థకు చెందిన సభ్యులతో పాటు మిత్ర సంస్థల సభ్యులు మరియు ఇతర రాష్ట్రాల నుండి వచ్చే కొందరు నాయకులు కూడా పాల్గొంటున్నారు. పొరుగున ఉన్న కర్ణాటక, కేరళ తమిళనాడు, ఒడిషా, మహారాష్ట్ర, లాంటి రాష్ట్రాలలో హేతువాద, మానవవాద ఉద్యమ విజయాలను, అభివృద్ధిని ఈ సభలల్లో చర్చించనున్నారు. మానవవాద భావజలానికి స్ఫూర్తినిచ్చే గౌతమ బుద్ధుడు, అంబేద్కర్, జ్యోతిబా పూలే, సావిత్రీబాయి పూలే, పెరియార్, భగత్ సింగ్ లాంటి మహానీయుల విగ్రహాలు, ఉద్యమానికి ప్రేరణ కలిగించే చిత్రపటాలను హ్యూమనిస్ట్ సెంటర్ లో ఆవిష్కరిస్తున్నారు. వాటిలో సంస్థనాయకులైన నాస్తిక వెంకన్న, విక్రమ్ ల ఫోటోలు కూడా ఉంటాయని తమ కరపత్రంలో పేర్కొన్నారు. 20 ఏళ్లలో సంస్థ చేసిన ఉద్యమ ప్రయాణాన్ని వీడియోల ద్వారా సభ్యులకు చూపనున్నారు. భావాల కోసమే ఇప్పటికీ జీవిస్తున్న సీనియర్ ఉద్యమకారులను ఈ సభల్లో చూడటమే కాదు, వారిని వారి సంస్థ వేదికపై సన్మానించ బోతున్నట్లుగా వెల్లడించారు. 'హ్యూమనిస్ట్ హీరోయిస్' గా అంతర్జాతీయ కీర్తి పొందిన వారి అభిమాన మహిళా నాయకురాలు 'మల్లాది సుబ్బమ్మ' శతజయంతి ఉత్సవాలను కూడా ఈ సభల్లో నిర్వహిస్తున్నట్లుగా వెల్లడించారు. మానవ వికాస వేదిక లో ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర, జిల్లా కార్యవర్గాల్లో ఉన్న సభ్యులందరినీ వేదిక ఎక్కించి, పరిచయ జ్ఞాపికలతో సన్మానించబోతున్నారు. సభల్లో పాల్గొనే అందరికీ శాస్త్రీయ నాస్తిక, హేతువాదానికి సంభందించిన కొత్త పుస్తకాలను కూడ ఒక బ్యాగ్ నిండా బహుమతిగా అందివ్వబోతున్నారు. ఈ సభలు తమ సంస్థ 20 ఏళ్ల ఉద్యమజ్ఞాపకాలను పంచే నివేదికలని, తమలో మళ్ళీ ఉత్తేజాన్ని నింపే ఉషస్సులు కనుక, ఈ సభలలో మానవ వికాస వేదికలో సభ్యులైన ప్రతి ఒక్కరూ తప్పక పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఆసక్తిగల కొత్తవారిని కూడా 'ప్రోత్సహించి, మానవ వికాస వేధిక సభలకు తీసుకురావాలని సూచించారు. 14-12-2024 న ఉ. 10 గం? కు మానవ వికాస కళామండలి సాంస్కృతిక కార్యక్రమాలు, 10.30 గం?కు ప్రారంభ కార్యక్రమం ఉంటుందని, స్వాగత సత్కారాలను డి. హనుమంత రావు, (అసోసియేట్ ఎడిటర్, స్వేచ్ఛాలోచన), సభాధ్యక్షులుగా బి. సాంబశివరావు, (కేంద్ర అధ్యక్షుడు, మా.వి.వే.),ముఖ్య అతిథిగా డాక్టర్ కె. వీరమణి, (ఛైర్మన్, ద్రావిడ కళగం, తమిళనాడు),స్వాగతోపన్యాసాన్ని ఎం.ఎస్.ఎన్. మూర్తి, (కేంద్ర ప్రధాన కార్యదర్శి, మా.వి.వే.) కొనసాగిస్తున్నారు.అధ్యక్షుని తొలిపలుకులుముఖ్య అతిథిచేత సీనియర్ నాస్తిక, హేతువాద, మానవవాద ఉద్యమకారులకు సన్మాన కార్యక్రమం ఉంటుందని వెల్లడించారు.సన్మాన గ్రహీతలుగా డాక్టర్ జి. సమరం, (డైరెక్టర్, నాస్తిక కేంద్రం, విజయవాడ), డాక్టర్ వై. భానుప్రసాద్, (హేతువాద సంఘం, భద్రాచలం), బి.వి.రాధాకృష్ణమూర్తి, (సీనియర్ హేతువాది, అనంతపురం), కె. హనుమంతరావు, (సీనియర్ హేతువాది, హైదరాబాద్), గుత్తా జ్యోత్స్న, (అభ్యుదయ కవయిత్రి, హైదరాబాద్), బి. హను, (సీనియర్ హేతువాది, ఖమ్మం), షరీఫ్ గోరా, (నాస్తిక, హేతువాద వివాహ వేదిక, హైదరాబాద్), ఎం.ఎన్. గుప్తా, (ఉపాధ్యక్షుడు, మానవ వికాస వేదిక, తెలంగాణ), బి. జార్జి, (గౌరవాధ్యక్షుడు, మానవ వికాస వేదిక, తెలంగాణ), చుక్కపల్లి రామకోటయ్య, (సీనియర్ హేతువాది, హైదరాబాద్), నార్నె వెంకట సుబ్బయ్య, (అధ్యక్షుడు, ఆం.ప్ర. హేతువాద సంఘం డా? గుమ్మా వీరన్న, అధ్యక్షుడు మరియు భారత హేతువాద సంఘం), జి.ఎ. జ్యోతికుమార్, (భారత నాస్తిక సమాజం, తెలంగాణ), ఎం.ఎస్.ఎన్.మూర్తి, (కేంద్ర ప్రధాన కార్యదర్శి, మానవ వికాస వేదిక) ముఖ్య అథితులుగా విచ్చేసి వివిధ అంశాలపై ప్రసంగించేవారిలో మానవవాద ఉద్యమానికి సుబ్బమ్మ, రామమూర్తి దంపతుల కృషి పైసి.ఎల్.ఎన్. గాంధీ, (న్యాయవాది, తెలంగాణ హైకోర్టు), కులనిర్మూలన ఉద్యమంలో మల్లాది సుబ్బమ్మ కృషి అనే అంశంపైయం.డి. వహీద్, (అధ్యక్షుడు, కుల నిర్మూలన సంఘం), 'మా అమ్మానాన్నల ఆదర్శ కుటుంబ జీవనం' పై డాక్టర్ పర్సా విజయలక్ష్మి (మల్లాది సుబ్బమ్మ, రామమూర్తి ల కుమార్తె) ఉన్నారు. మల్లాది సుబ్బమ్మ శతజయంతి స్మారకోపన్యాసాన్ని జస్టిస్ డాఎం గురిజాల రాధారాణి చేస్తారు. మిత్ర సంస్థల సందేశాలలో టి. రమేష్, (వ్యవస్థాపక అధ్యక్షుడు, విజ్ఞాన దర్శిని, హైదరాబాద్) ఎస్. చంద్రయ్య, (మాజీ ఛైర్మన్, ఆలిండియా సమతా సైనిక్ దళ్), గంజి ఈశ్వరలింగం, (వ్యవస్థాపక అధ్యక్షుడు, అ.నే.అ.శ. ప్రోత్సాహక సంఘం, హైదరాబాద్),ఉప్పులేటి నరేష్, (అధ్యక్షుడు, భారత నాస్తిక సమాజం, తెలంగాణ), మల్లాది సుబ్బమ్మ, రామమూర్తి స్మారక 'నేషనల్ హ్యూమనిస్ట్ అవార్డ్' ప్రదాన అవార్డు గ్రహీతలుగా జస్టిస్ డాక్టర్ గురిజాల రాధారాణి, సి. ఎల్. ఎస్. గాంధీ దంపతులు ఉన్నారు.అధ్యక్షుని మలిపలుకులువందన సమర్పణలో గడీల శ్రీకాంత్, (ప్రధాన కార్యదర్శి, మా.వి.వే. హైదరాబాద్) చేస్తారు. మధ్యాహ్న భోజన విరామం అనంతరం తుమ్మా ప్రసాద్, (అధ్యక్షుడు, మా.వి.వే. గ్రేటర్ హైదరాబాద్), రొంటాల బుచ్చయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, (మా.వి.వే. తెలంగాణ) అధ్యక్షతన కార్యక్రమం ఉంటుంది.ముఖ్య అతిథిగా డాక్టర్ దేవరాజు మహారాజు,(కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, మానవవాద రచయిత) ప్రసంగం ఉంటుంది. విశిష్ట అతిథిగా బొర్రా గోవర్ధన్, (బౌద్ధ రచయిత) మా.వి.వే. కేంద్ర, రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులకు, అనుబంధ విభాగాల బాధ్యులకుజ్ఞాపికల బహూకరణ అందజేయనున్నారు. అతిథి ప్రసంగాలలోమహారాష్ట్రలో హేతువాద ఉద్యమ విజయాలు(ప్రొ? సుదీష్ ఘోడేరావు, జాతీయ ప్రధాన కార్యదర్శి), ఫిరా, (మహారాష్ట్ర), ఒడిషాలో మూఢనమ్మకాల నిర్మూలనకు హేతువాదుల కృషిడి. మోహన్ రావు, (రాష్ట్ర కోశాధికారి, హ్యూమనిస్ట్, రేషనలిస్ట్ ఆర్గనైజేషన్, ఒడిషా), 100 ఏళ్లనాటి పెరియార్ స్వాభిమాన ఉద్యమం దాని ఫలితాలుఆర్. తమిళ్ సెల్వం, (అధ్యక్షుడు, తమిళనాడు రేషనలిస్ట్ ఫోరం), కర్ణాటకలో చార్వాకుల ఆనవాళ్ళు డాక్టర్ ఎ. వెంకటయ్య, (హేతువాద రచయిత, బళ్ళారి),హేతువాదం-కర్ణాటక అనుభవాలు(నగరగెరె రమేష్, ఉపాధ్యక్షుడు, అఖిల కర్ణాటక విచారవాదిగళ ట్రస్ట్, బెంగళూరు),బెంగాల్లో హేతువాద ఉద్యమాలు సంక్షిప్త పరిచయం ఎ. బాలాజి, (కోల్కతా, 'ముందడుగు' సంస్థ, పశ్చిమ బెంగాల్) అంశాలపై ప్రసంగిస్తారు.ముఖ్య అతిథి ప్రసంగంలో "భారతీయ హేతువాద ఉద్యమం ఎదుర్కొంటున్న సవాళ్ళు- పరిష్కారాలు" అంశం తర్వాత అధ్యక్షుని మలిపలుకులు ఉంటుంది.వందన సమర్పణ నస్రీన్ బాను, (సహాయ కార్యదర్శి, మా.వి.వే., హైదరాబాద్) చేస్తారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు దాసరి రామస్వామి, (రాష్ట్ర కన్వీనర్, మానవ వికాస కళామండలి)



ఆధ్వర్యంలో జరుగుతాయి.మా.వి.వే. 20 ఏళ్ల ప్రస్థానం వీడియో ప్రదర్శనమా.వి.వే. అనుబంధ సంస్థల కృషి వీడియో ప్రదర్శన అభ్యుదయ ఆర్ట్స్ అకాడెమీ వారి 'సంఘం శరణం గచ్ఛామి' (అంబేద్కర్ జీవిత చరిత్ర) నృత్య నాటిక వీడియో ప్రదర్శన మా.వి. కళామండలి ప్రదర్శనలు ఉంటాయి. తిరిగి రెండవ రోజు అనగా15-12-2024 న మల్లాది సుబ్బమ్మ శతజయంతి ఉత్సవాలలో బాగంగా ప్రొఎం వంశీధర్, (ఉస్మానియా యూనివర్సిటీ, మా.వి.వే., హైదరాబాద్) స్వాగత ఉపన్యాసంతో ప్రారంభం అవుతుంది. తుమ్మా భాస్కర్, (అధ్యక్షుడు, మా.వి.వే. తెలంగాణ) అధ్యక్షతనజస్టిస్ డాక్టర్ గురిజాల రాధారాణి, (న్యాయమూర్తి, తెలంగాణ హైకోర్టు) ముఖ్య అథితి ప్రసంగం ఉంటుంది.మా.వి.వే. శ్రేయోభిలాషులైన లక్ష్మీ నాగేశ్వర్, (కుల నిర్మూలన సంఘం, హైదరాబాద్), డాక్టర్ ఎస్. ఆనంద్, (అనూష క్లినిక్, సంగారెడ్డి), డాక్టర్ ఎస్. శ్రీనివాస్ నాయక్, (సాహితీ హాస్పిటల్స్, సంగారెడ్డి) సన్మాన కార్యక్రమం ఉంటుంది. సన్మాన గ్రహీతల సంక్షిప్త పరిచయ కార్యక్రమాన్ని కాముని కృష్ణకుమారి, (మా.వి.వే. సభ్యురాలు, హైదరాబాద్) కొనసాగిస్తారు. అనంతరం ప్రముఖ భావ విప్లవకారులైన ఎం.ఎన్. రాయ్. డాక్టర్ ఏ.టి. కోవూర్, బి. ప్రేమానంద్, పెరియార్ రామస్వామి, త్రిపురనేని రామస్వామి. డాక్టర్ నరేంద్ర దాభోల్కర్, హెచ్. నరసింహయ్య, గోరా మరియు సరస్వతీ గోరా, లవణం, హేమలత, ఎస్. విక్రమ్, నాస్తిక్ వెంకటస్వామి చిత్రపటాల ఆవిష్కరణహ్యూమనిస్ట్ సెంటర్లో మరియు సాంఘిక విప్లవమూర్తుల గౌతమ బుద్దుడు (అంకెనపల్లి ప్రవీణ్, సర్పంచ్, తేళ్ళపల్లి, సంగారెడ్డి), డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ (డాక్టర్ కొత్తపల్లి కిరణ్ కుమార్, సంగారెడ్డి),పెరియార్ రామసామి (డాక్టర్ కె. వీరమణి, ద్రావిడ కళగం, తమిళనాడు), మహాత్మా జ్యోతిరావ్ ఫూలే (కె.భీమయ్య, మా.వి.వే. హైదరాబాద్), సావిత్రిబాయి ఫూలే (గుత్తా జ్యోత్స్న, అభ్యుదయ రచయిత్రి, హైదరాబాద్), షహీద్ భగత్ సింగ్ (దాసరి గోవిందరాజులు, డెప్యూటి కలక్టర్ (రి), అనంతపురం) విగ్రహా ఆవిష్కరణ చేయిస్తారు. పొణకల నిర్మలాదేవి స్మారక "హ్యూమనిస్ట్ కార్యాలయ" ప్రారంభంప్రారంభకుడు (పి.వి. శేషారావు, మాజీ డైరెక్టర్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, హైదరాబాద్),'స్వేచ్ఛాలోచన' ప్రత్యేక సంచిక ఆవిష్కరణ డాక్టర్ జె. లక్ష్మీరెడ్డి. (ప్రముఖ రచయిత) చేస్తారు. మానవ వికాస వేదిక అందించే "నేషనల్ హ్యూమనిస్ట్ అవార్డ్-2024" ప్రదానంఅవార్డు గ్రహీత డాక్టర్ కె. వీరమణి, (ఛైర్మన్, ద్రావిడ కళగం) ముఖ్య అతిథి ప్రసంగం ఉంటుంది.పి. దుర్గా ప్రసాద్, (మా.వి.వే., సూర్యాపేట జిల్లా) అధ్యక్షుడిగా తొలిపలుకులు ఉంటాయి. భోజన అనంతరం సభ ఆహ్వానితుడిగా ఎ. శ్రీనివాసరావు, (మా.వి.వే., ఆంధ్రప్రదేశ్) వ్యవహారిస్తారు.ఎం.ఎస్.ఎన్. (మూర్తి, కేంద్ర ప్రధాన కార్యదర్శి, మా.వి.వే.)అధ్యక్షతనప్రొ? నరేంద్ర నాయక్, (జాతీయ అధ్యక్షుడు) ముఖ్య అథితిగా ప్రసంగం ఉంటుంది.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**• జిల్లా సమన్వయ సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి • జిల్లా కలెక్టర్ సత్య శారద**



**నర్సంపేట, డిసెంబర్ 13(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సత్యశారద అధ్యక్షతన' ఇందిర మ్మ ఇండ్ల'పై జరిగిన,సమన్వయ సమావేశంలో ఎమ్మెల్యే దొంతి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని అన్నారు. సర్వే పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అర్హులందరికీ తప్పని సరిగా ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని హామీ ఇచ్చారు.



## ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**• తూనికలు కొలతల వస్తువులను సిజ్ చేసిన తాసిల్దార్**

**కొత్తగూడ, డిసెంబర్ 13(పీసీడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లో వరి కొనుగోలు కేంద్రాలు తనఖీ చేయుచున్న సమయములో వరి కొనుగోలు కేంద్రం (జీసీసీ )గాందినగర్ నందు ప్రవేట్ వ్యాపారులకు సబంధించిన కాంటాలు ( 20కెజి ,10కెజి లు మరియు కాంటాల కొరకు ఉపయోగించు వస్తువుల) విషయమై విచారించాగా ప్రవేట్ వ్యాపారము చేయుచున్న వ్యక్తికి సంబందించినదిగా తెలియపర్చినారు.అక్కడ ఉండబడిన తూనికలు- కొలతల వస్తువులను సిజ్ చేస్తూ పై అధికారులకు నివేదిక సమర్పిచడం జరుగింది. కొత్తగూడ మండలములో ఎవరైన ప్రభుత్వ నిబందనలను అతిక్రమించిన ప్రవేట్ వ్యాపారులపై తగు చర్యలు తిసుకోబడునని హెచ్చరించడం అయినదని కొత్తగూడ తహశీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు.



# మావోయిస్టులకు గ్రామాల్లో ఆశ్రయం కల్పించదు

● పోలీసులకు సమాచారం అందించాలి ● గూడూరు సిఐ బాబురావు

● ఎస్ఐలు రవి కుమార్, కుశకుమార్



**కొత్తగూడ, డిసెంబర్ 13 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గంగారం మండలం తిరుమల గండి గ్రామపంచాయతీ పరిధిలోని వెంకమ్మ గుంపు గ్రామ ప్రజలతో గూడూరు సిఐ బాబురావు మాట్లాడుతూ కొందరు మావోయిస్టులు ఆశ్రయం పొందడానికి పాత పరిచయస్తులను ఆశ్రయించే అవకాశం ఉందని, ఎట్టి పరిస్థితుల్లో మావోయిస్టులను గ్రామాల్లోకి అనుమతించవద్దని, కాదని ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, కొత్తగూడ మరియు గంగారం మండలాలు ప్రశాంత వాతావరణంలో ఉన్నాయని ఇలాంటి వాతావరణాన్ని చెడగొట్టవద్దని, మిలిటెంట్లు మరియు సరెండర్ మావోయిస్టుల పై ప్రత్యేక నిగా ఉందని హెచ్చరించడం జరిగింది.

### వృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేసిన గంగారం పోలీసులు

ప్రస్తుతం చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వృద్ధులు ఇబ్బంది పడే అవకాశం ఉందని గుర్తించిన గూడూరు సిఐ బాబురావు నిరుపేద వృద్ధులకు ఆసరాగా ఉండాలని ఉద్దేశంతో దాదాపుగా 30 కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఉద్యోగ బాధ్యతతో పాటు సామాజిక బాధ్యతగా ప్రజల ఇబ్బందుల పట్ల స్పందించిన గూడూరు సిఐ బాబురావు కి వెంకన్న గుంపు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, పోలీసులు ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల రక్షణతో పాటుగా మీ యొక్క సామాజిక అభివృద్ధికి తోడుగా ఉంటారన్నారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తన పరిధిలో పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గంగారం ఎస్సై రవికుమార్, కొత్తగూడ ఎస్ఐ కుషకుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలేపల్లి గ్రామ ప్రధాన వీధులలో చర్మవ్యాధి సోకిన కుక్కల స్వైర విహారంతో గ్రామస్తుల తీవ్ర ఆందోళన

● వీధి కుక్కలకు సోకిన వింత వ్యాధితో భయాందోళనకు గురవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు





**తొర్రూరు ప్రతినిధి, డిసెంబర్ 13(పీసీడబ్ల్యు న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలోని పోలేపల్లి గ్రామంలోని కుక్కలకు కొన్ని నెలల క్రితమే చర్మవ్యాధి సోకగా,అది అంటువ్యాధిగా మారి ఒక కుక్క నుండి మరొక కుక్కకు సోకి,తద్వారా ఇలా ఏ వీధి లో చూసినా ఇలాంటి కుక్కల బెడద పదుల సంఖ్యలోకి చేరటంతో పాటుగాఆ కుక్కలే చిన్న పిల్లలను కరవటం వలన ఇప్పుడు పిల్లలకు కూడా అక్కడక్కడా ఆ ఆనవాళ్లను బట్టి ఈ చర్మవ్యాధి సోకుతుందేమోనని,తల్లిదండ్రుల్లో తీవ్రమైన ఆందోళన కనిపిస్తుంది.గ్రామం లోని ప్రధాన వీధుల్లో 50 పైగా ఇలాంటి కుక్కలు గుంపులుగా స్వైర విహారం చేస్తున్నాయి.ప్రస్తుతం గ్రామంలో సర్పంచ్ పదవులు లేకపోవడంతో ఎవరికీ చెప్పుకోలేక పోతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ కార్యదర్శి, అధికారులు స్పందించి వీటిని నిర్మూలించడానికి పలుచర్యలు చేపట్టాలని పోలేపల్లి వాసులు కోరుతున్నారు. పాఠశాలకు వెళ్లి వచ్చే విద్యార్థులు ఎప్పుడు ఏం జరుగుతుందని కొందరు విద్యార్థులు భయాందోళనకు గురై పాఠశాలకు రావాలంటేనే భయపడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు మనోవేదనకు గురవుతున్నారని అన్నారు.

# భువనగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఒకరోజు ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు

● ముఖ్య అతిథిగా జిల్లా నాయక్ సేవాధికార సంస్థ కార్యదర్శి జడ్జి మాధవి లత హాజరయ్యారు

**భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ శివారు రాయగిరి లోని సహృదయ అనాథ వృద్ధాశ్రమంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఇట్టి శిబిరాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జడ్జి మాధవి లత సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రెడ్ క్రాస్ అందిస్తున్న సేవలను కొనియాడారు. తాను కూడా రెడ్ క్రాస్ ద్వారా చేపట్టే కార్యక్రమాలలో పాల్గొంటానని ఈ సందర్భంగా తెలిపారు. డాక్టర్.చల్లా జయశ్రీ వైద్య బృందం తమ సేవలను అందించారు.ఇట్టి శిబిరంలో అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కమిటీ చైర్మన్ జి.లక్ష్మీనరసింహారెడ్డి, వైస్ చైర్మన్ దిడ్డి.బాలాజీ, జిల్లా కమిటీ డైరెక్టర్లు డాక్టర్.శేక్.హమీద్ పాష, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జంపాల అంజయ్య, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు బబ్బురి హరినాథ్,న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ అసిస్టెంట్ నరసింహారావు, రెడ్ క్రాస్ సభ్యులు ఎస్పి ఉపేందర్ రావు, ఎస్పీ స్పందన,మచెందర్, శివ తదితరులు పాలుగొన్నారు.



# సీఎంగారు హామీ ఇచ్చారు వదిలేసారు

● చాయ్ తాగేలోపే మీ జీవోలు ఇచ్చి పంపిస్తా..







**ఖానాపూరం, డిసెంబర్ 13 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూర్ మండలంలో ఉన్నటువంటి సమగ్ర శిక్ష అభియాన్ నందు ఖానాపూర్ ఎంఆర్సి లో పనిచేయుచున్నటువంటి తొమ్మిది విభాగాలలో గల కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అందరం కూడా సమ్మెలో పూర్తిస్థాయిలో పాల్గొని మా యొక్క నిరసనను తెలియజేయడం జరుగుతుంది మేము మొదట ఆరు నెల ఏడు ఎనిమిది తేదీలలో నిరసన దీక్షలు చేసినప్పుడు గవర్నమెంట్ నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో పదవ తేదీ నుంచి పూర్తిస్థా యిలో నిరవధిక సమ్మెకు దిగినామని తెలియజేస్తున్నాము. ఈ సమ్మె యొక్క ముఖ్య ఉద్దేశ్యము మేము గత 12 నుంచి 15 సంవత్సరాలుగా ఈ మన ఖానాపూర్ మండలం నందు సమగ్ర శిక్ష అభియాన్ నందు కాంట్రాక్టు విధానంలో విధులు నిర్వహిస్తున్నాము మేము ఉన్నత చదువులు చదివి రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ పాయింట్స్ తోటి డిస్టిక్ కమిటీ సెలక్షన్ ద్వారా నియమితులమై తెలంగాణ రాకముందు నియమించబడ్డాము తెలంగాణ వస్తే మా బతుకులు బాగుపడతాయని మేము కూడా రెగ్యులర్ ఉద్యోగులుగా మారుతామని ఎంతో ఆశపడి గత 12 సంవత్సరాలు వెట్టి చాకిరికి గురైనము ఈ వెట్టిచాకిరిని నిరసిస్తూ గత సంవత్సరము సెప్టెంబర్ 13-2023 నాడు 28 రోజులు సమ్మె చేశాము మరల ఇప్పుడు అప్పటినుంచి ఇప్పటి వరకు ఎటువంటి చలనం లేనందున మేము ఈ సమ్మెలోకి రావాల్సి రావడం జరిగింది ఈ సమ్మెలో మా యొక్క ముఖ్య ఉద్దేశం ఎస్ఎస్సి లో పని చేస్తు న్న అందరిని రెగ్యులర్ చేయాలి ఇది ఒక్క నినాదమే ఇందులో పాల్గొన్న వారు ఎవరెవరు అంటే మండల స్థాయిలో ఎంఐఎస్లు, సిఓలు, కాంప్లెక్స్ స్థాయిలో సీఆర్పీలు ఐఈఆర్పి లు పాఠశాల స్థాయిలో అదేవిధంగా కేజీబీవీ లో గల స్టాప్ ఎస్ఓ ,సిఆర్టీ లు అందరు ఈ సమ్మెలో పాల్గొనడం జరుగింది. అతి ముఖ్యమైన ఉదేశం ఏమిటంటే గత సంవత్సరం చేసిన సమ్మె కాలంలో టీపీసీసీ అధ్యక్షులుగా ఉన్నా రేవంత్ రెడ్డి మా సమ్మె శిబిరానికి వచ్చి మాకు హామీ ఇచ్చారు కాంగ్రెస్ గవర్న మెంట్ తీసుకు వస్తే మీ సమస్యలను ప్రజాదర్బార్లకు కూర్చోబెట్టి చాయ్ తాగే లోపల మీకు జీవోలు ఇచ్చి పంపిస్తామని తెలియజేశారు దానిని ఇప్పటివరకు అమలుపరచలేదని భావిస్తూ దాన్ని అమలు పరచాలని అందరము రోడ్డు ఎక్కడం జరిగింది కావున మా ఏకైక లక్ష్యము రెగ్యులరైజ్ చేయాలని కోరారు.

# సిపిఆర్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన వచ్చినప్పుడే కార్డియా మరణాలు చాలా వరకు నియంత్రించవచ్చు

● ఆకస్మిక గుండెపోట్ల నుండి ప్రజలను రక్షించేందుకు అన్నిస్థాయిలకు చెందిన పోలీసులకు సీపిఆర్‌పై శిక్షణ: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్





**జగిత్యాల టౌన్, డిసెంబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా కేంద్రంలో IMA హాల్లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులకు సిబ్బందికి CPR పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుత ఇటీవల కాలంలో కార్డియా అరెస్టుతో పలువురు ఆకస్మిక మృతి చెందడం చాలా బాధాకరమైన విషయమని దాని ద్వారా ఎవరు మృతి చెందకూడదనే ఉద్దేశంతో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి శిక్షణ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. CPR పై ప్రతి ఒక్కరికీ అవగాహన వచ్చినప్పుడే కార్డియా మరణాలు చాలా వరకు నియంత్రణలోనికి వస్తాయని అన్నారు. ఆకస్మిక గుండెపోట్లు సంభవించిన సందర్భాల్లో CPR విధానం ద్వారా గుండెకు రక్తప్రసరణం అందడం, నోటిద్వారా ఆక్సిజన్ అందించడం వల్ల గుండె పనిచేయడం ప్రారంభించి ప్రమాదానికి గురైనవారిని రక్షించవచ్చని తెలిపారు. నిత్యం ప్రజల మధ్యఉండే పోలీసులకు ఆకస్మిక గుండెపోట్లు సంభవించిన వ్యక్తులు తారసపడే అవకాశం ఉన్నదందున, అన్నిస్థాయిలకు చెందిన పోలీసులు పూర్తిస్థాయిలో శిక్షణ పొందినట్లయితే అలాంటి వ్యక్తుల ప్రాణాలను రక్షించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, గుండెపోటు వచ్చిన వారికి ఆన్ ది స్పాట్ CPR చేయడం వల్ల వారి యొక్క ప్రాణాలను కాపాడడం జరుగుతుంది ఈ యొక్క CPR చేసే కాలని గోల్డెన్ హవర్ భావించడం జరుగుతుందని అన్నారు. గుండెపోటు



సంభవించినప్పుడు CPR చేయడం ద్వారా చాలా వరకు ప్రాణాని కాపాడవచ్చు అని అన్నారు. పోలీస్ సిబ్బంది లో ముఖ్యంగా ట్రాఫిక్ విధులు, బ్లూ కోట్ , పెట్రో కార్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఈ యొక్క CPR పై ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క శిక్షణ కార్యక్రమాన్ని పోలీస్ మరియు వైద్య శాఖ వారి సహాయంతో విడతల వారీగా జిల్లాలో ఉన్న క్షేత్రస్థాయిలో ఉండేటి ఆటోడ్రైవర్లకు, హోటల్లో పనిచేసే సిబ్బంది పెట్రోల్ బంక్ లో పనిచేసే వారికి CPR తో పాటూ రోడ్డు ప్రమాదాల సంభవించినప్పుడు ప్రథమ చికిత్స పై ఈ శిక్షణ ఇవ్వడం ద్వారా మరణాలు చాలా వరకు నియంత్రణలోనికి వస్తాయని అన్నారు. డిఎస్పీ రఘు చందర్, IMA ప్రెసిడెంట్ డాక్టర్ హేమంత్, వైస్ ప్రిన్సిపాల్ మెడికల్ కాలేజ్ డాక్టర్ సునీల్,IMA సెక్రటరీ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్లు సుధీర్ కుమార్, నరేష్, సంతోష్ రెడ్డి, హిమబిందు, స్రవంతి, ఇన్స్పెక్టర్లు నిరంజన్ రెడ్డి, వేణుగోపాల్,రామ్‌నర్సింహారెడ్డి, కృష్ణారెడ్డి,రవి,RI వేణు,ఎస్.ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# షటిల్ బ్యాట్మెంటన్ అకాడమీ ఏర్పాటు చేస్తా: భగవాన్ రెడ్డి



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** షటిల్ బ్యాట్మెంటన్ అకాడమీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు బ్యాట్మెంటన్ క్రీడాకారుడు భగవాన్ రెడ్డి శుక్రవారం వెల్లడించారు. మూడు దశాబ్దాలుగా షటిల్ బ్యాట్మెంటన్ రంగానికి విశేష సేవలందిస్తూ వచ్చిన వి.భగవాన్ రెడ్డి వచ్చే జనవరి నుంచి ఈ అకాడమీ ద్వారా కరీంనగర్ జిల్లా యువతకు శిక్షణ ఇవ్వడమే కాకుండా, టోర్నమెంట్ పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.క్రీడాకారులనుమెమొంటో శాలువాలతో సత్కరించారు.

# ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో డ్యూటీ టైంలో ఆసుపత్రి నర్సులు సిబ్బంది డ్యాన్సులు

- సిబ్బంది డ్యాన్స్ చేసిన ఘటనపై అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి ఆగ్రహం



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా ప్రభుత్వ ప్రధానఆసుపత్రిలో డ్యూటీ టైంలో ఆసుపత్రి నర్సులు, సిబ్బంది డ్యాన్సులుస్పీకర్లలో పాటలు పెట్టుకుని నర్సులు, సిబ్బంది డాన్స్ చేసిన ఘటన పై అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి ఆగ్రహం...జిల్లా ఆస్పత్రి లో వివిధ విభాగాలను, పరిసరాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ డ్యూటీ టైంలో డ్యాన్స్ లు చేసిన నర్సులు, సిబ్బందిపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూపరింటెంట్ రాములుకు ఆదేశాలు జారీ చేసిన అడిషనల్ కలెక్టర్.

# గ్రూప్ -2 పరీక్షకు పటిష్టమైన బందోబస్తు

● పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్-ఎస్ (సెక్షన్ 144) అమలు

● జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

**జగిత్యాల,టౌన్ డిసెంబర్ 13(పిసిడబ్ల్యూన్యూస్):** ఈ నెల 15 వ తేది (ఆదివారం), 16 వ తేది (సోమవారం) రెండు రోజులు పాటు జరిగే గ్రూప్-2 రాత పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాలపటిష్టభద్రతాఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పి తెలిపారు. జిల్లాలో గ్రూప్-2 పరీక్షకు 10907 మందిఅభ్యర్థులు హాజరవుతున్నారని,ఇందుకుగాను జిల్లా పరిదిలో 35, పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నరు. జగిత్యాల టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో (23 ) , కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో (07), మల్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో (02 ),కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో (JNTU) (03 ) ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దు అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు మొత్తం 200 మంది పోలీస్ అధికారులతో భద్రతఏర్పాట్లుచేయడంజరిగింది. అందులో (09) సి.ఐ స్థాయి అదికారులు, (21) మంది ఎస్.ఐ స్థాయి అధికారులు, (170 ) మంది ఏఎస్ఐ/హెచ్‌సి/పిసి/ హోం గార్డ్ అధికారులు ఇట్టి బందోబస్త్ లో పాల్గొంటారు అని ఎస్పీ తెలిపినారు.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగాసమయానికిచేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని పేర్కొన్నారు.